ప్రజాశక్తి

బుధవారం 19 ఫిబ్రవరి 2025 8 పేజీలు





గుంటూరు పల్నాడు

మిర్చి రైతుకు నష్టాల ఘాటు!

- పాత నిల్వలు, కొత్త సరుకు భారీగా పెరిగి ధరల పతనం
- సాగుదార్లకు సాయంపై స్పందించని కేంద్రం
- వినతులతో సరిపెడుతున్న రాష్ట్ర ప్రభుత్వం



ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

దాదాపు ఆరేళ్ల తరువాత మిర్చి రైతులు మళ్లీ సంక్షోభంలో చిక్కుకున్నారు. 2018 నుంచి 2024 వరకు ఆశాజనకంగా ఉన్న ధరలు ఈ ఏడాది గణనీయంగా తగ్గాయి. దీంతో రైతులకు ఎకరాకు సగటున రూ.50 నుంచి రూ.లక్ష వరకు నష్టాలు వస్తున్నాయి. మిర్చి సాగులో ఎన్ని కష్టాలు ఎదురైనా మంచి ధరలు వస్తాయన్న ఆశతో ఈ ఏడాది కూడా రాష్ట్ర వ్యాప్తంగా ఐదు లక్షల ఎకరాల్లోసాగు చేయగా ఉమ్మడి గుంటూరు జిల్లాలో 1.40 లక్షల ఎకరాల్లో సాగు చేశారు. గతేడాది పండిన పంట కోల్డ్ స్టోరేజీల్లో నిల్వ ఉండటం, కొత్త పంటకు ఎగుమతులకు ఆర్డర్లు లేకపోవడంతో ధరల పతనం ప్రారంభమైనట్లు వ్యాపారులు చెబుతున్నారు. ఇప్పటికి కోల్డ్ స్టోరేజిల్లో 15 లక్షల బస్తాలు నిల్వ ఉన్నాయి. ఎకరాకు రూ.లక్షన్నర నుంచి రూ.రెండు లక్షల వరకు పెట్టుబడి పెట్టామని రైతులు వాపోతున్నారు. సగటున 15 నుంచి 20 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుందని ఆశించగా ఈ ఏడాది ఇప్పటి వరకు 12 నుంచి 14 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది.

గతేడాది ఫిబ్రవరిలో క్వింటాళ్ రూ.18 నుంచి రూ.20 వేల వరకు పలికిన ధర ఈ ఏడాది రూ.8 వేలకు నుంచి రూ.13 వేలకు మించడం లేదు. గత ఐదేళ్ల కాలంలో క్వింటాళ్ గరిష్టంగా రూ.27 వేల వరకు వెళ్లడంతో రైతులు ఎంత ఇబ్బంది అయినా ధరలు వస్తాయన్న భావనతో మిర్చి సాగు వైపు మొగ్గు చూపుతున్నారు. ఈ నేపథ్యంలో ధరలు సగానికి పడిపోగా ఈ సమస్యను కేంద్ర ప్రభుత్వం దృష్టికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకెళ్లినా ఇప్పటివరకు స్పందించలేదు. తొలుత నరసరావుపేట ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయులు ఇటీవల సిఎం చంద్రబాబుకు లేఖ రాశారు. స్పందించిన సిఎం కేంద్రానికి లేఖ రాసినా స్పందన లేదు. మార్కెట్ ఇంటర్ వెన్షన్ పథకం కింద రైతులను ఎలా ఆదుకోవాలనో అధ్యయనం చేయాలని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్ చెప్పారని ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయులు తెలిపారు. మిర్చి రైతులను కలుసుకునేందుకు మాజీ సిఎం వైఎస్ జగన్ మంగళవారం గుంటూరు వస్తున్నారనే సమాచారంతో రాష్ట్ర ప్రభుత్వంలో మళ్లీ కదలిక వచ్చింది. గురువారం ఢిల్లీ వెళ్తనున్న సిఎం చంద్రబాబు కేంద్ర మంత్రులను కలిసి మిర్చి రైతుల సమస్యలపై చర్చిస్తారని అధికారవర్గాలు తెలిపాయి.

చైనాకు ఆర్డర్లు పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర మార్కెటింగ్ శాఖ కమిషనర్ విజయ సునీత ప్రకటించారు. ఈనెలాఖకు ధరలు పెరిగే అవకాశం ఉందని ధరలు పెరగకపోతే మార్కెట్ ఇంటర్ వెన్షన్ పథకం అమలు చేయాల్సి ఉంటుందని అన్నారు. అయితే ఎగుమతులు లేవని చెబుతున్న వ్యాపారులు రోజుకు లక్ష టిక్కీలు వచ్చినా కొనేస్తున్నారని, తాము పండించిన సరుకు అంతా ఎటుపోతుందోనని రైతులు ప్రశ్నిస్తున్నారు. మంగళవారం మిర్చి యార్డుకు 1,42,406 బస్తాలు వచ్చాయి. పాత నిల్వలతో కలిపి 1,39,408 బస్తాలు కొనుగోలు చేశారు. ఇంకా 71,319 బస్తాలు నిల్వ ఉన్నాయి. పంటను ఇటు అమ్ముకోలేక... అటు గిడ్డంగుల్లో దాచుకునే ఖాళీ లేక రైతులు దిగాలు పడిపోతున్నారు. తక్షణం క్వింటాళ్‌కు రూ.15 వేలు తగ్గకుండా మార్కెట్ ఇంటర్ వెన్షన్ పథకం కింద కొనాలని రైతులు కోరుతున్నారు.

మిర్చి రైతులను కలిసేందుకు నేడు జగన్ రాక

టిడిపి అధికారంలో ఉన్నప్పుడల్లా నష్టాలే : అంబటి రాంబాబు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

మిర్చి ధర పతనంతో అల్లాడుతున్న రైతులను పరామర్శించేందుకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ గుంటూరుకు బుధవారం రానున్నారు. మిర్చియార్డులో రైతులను జగన్ పరామర్శిస్తారని వైసిపి జిల్లా అధ్యక్షులు అంబటి రాంబాబు తెలిపారు. మంగళవారం సాయంత్రం బృందావన్ గార్డెన్స్ వైసిపి జిల్లా కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ మిర్చి యార్డుకు ఉదయం 9 గంటలకు జగన్ వస్తారని రైతుల కష్ట, నష్టాలను తెలుసుకుంటారని, వారి ఆవేదనను వింటారని చెప్పారు. రైతులు తమ సమస్యలను జగన్‌కు వివరిస్తే తద్వారా ప్రభుత్వంపై వత్తిడి తెచ్చి న్యాయం చేసేందుకు కృషి చేస్తారన్నారు. టిడిపి ఎప్పుడు అధికారంలోకి వచ్చినా మిర్చితో పాటు అన్ని పంటల ధరలు తగ్గిపోతాయన్నారు. 2019 నుంచి 2024 వరకు మిర్చి ధర రూ.20 వేల నుంచి రూ.27 వేల వరకు పలికిందని, రైతులకు కనీస ధర రూ.20 వేలకు తగ్గకుండా వస్తే ఇప్పుడు మేలు రకాలకు కూడా రూ.12 వేలు కూడా దక్కడం లేదని విమర్శించారు. ఈ ఏడాది ధాన్యం ధర బస్తా రూ.1300, పత్తి రూ.4 వేలకు మించి కొనకపోవడతో రైతులు అయినకాడికి అమ్ముకుంటున్నారని తెలిపారు. ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేసి రైతులకు బోనస్ ఇచ్చి ఆదుకోవాలని తమ పార్టీ డిమాండ్ చేస్తోందన్నారు. సమావేశంలో ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, మాజీ ఎంపి మోదుగుల వేణుగోపాలరెడ్డి, మేయర్ కావటి మనోహర్ నాయుడు, వైసిపి గుంటూరు నగర అధ్యక్షులు నూరిఫాతిమా, డిప్యూటీ మేయర్ డైమండ్ బాబు పాల్గొన్నారు.

జగన్ పర్యటనకు ఈసి అనుమతి నిరాకరణ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

మిర్చి రైతులను పరామర్శించేందుకు బుధవారం గుంటూరు రానున్న జగన్‌కు ఎన్నికల కమిషన్ అనుమతి నిరాకరించింది. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉన్నందున రాజకీయ కార్యకలాపాలకు అవకాశం ఇవ్వబోమని ఎన్నికల కమిషన్ తేల్చి చెప్పింది. అయితే జగన్ పర్యటన షెడ్యూలును వైసిపి విడుదల చేసింది. ఉదయం 10 గంటలకు తాడేపల్లిలో బయలుదేరి 11 గంటలకు మిర్చి యార్డుకు వస్తారని 12 గంటల వరకు యార్డులో రైతులతో చర్చించి తరువాత తాడేపల్లికి వెళతారని షెడ్యూలు విడుదల చేశారు. ఎన్నికల కమిషన్ అనుమతి నిరాకరించడంతో ఆయన పర్యటనపై సందిగ్ధత నెలకొంది. ఎన్నికల కమిషన్ ఆదేశాలు పాటించేటట్లటయితే వచ్చేనెల మొదటి వారంలో ఆయన గుంటూరు వస్తారని వైసిపి వర్గాలు చెబుతున్నాయి.

'టెన్'షన్‌కు గురికావొద్దు

8 లో

ఈనాం భూముల్ని ఆక్రమించిన ఆలపాటి

నామినేషన్‌ను తిరస్కరించి చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు

ప్రజాశక్తి-గుంటూరు



మీడియాతో మాట్లాడుతున్న బాబురావు

ప్రభుత్వ ఈనామ్ భూముల్ని ఆక్రమించిన ఆలపాటి రాజేంద్రప్రసాద్ ల్యాండ్ గ్యాబ్రింగ్ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆయన నామినేషన్‌ను తిరస్కరిం చాలని జైభీమ్ కార్మిక సంక్షేమ సంఘం అధ్యక్షులు పిల్లి బాబురావు కోరారు. ఈ మేరకు జిల్లా రెవెన్యూ అధికారికి మంగళవారం వినతి పత్రం అందచేశారు. అనంతరం బాబురావు మీడియాతో మాట్లాడుతూ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ పలకలూరులో సర్వే నంబర్ 272, 280, 281లలో 46.82 ఎకరాల ఈనామ్ భూమిని 2004లో ఆక్రమించి, తప్పుడు ధ్రువపత్రాలు సృష్టించి, పద్మావతి నగర్ పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసి కోట్లు గడించారన్నారు. అప్పటి నుండి ఈ సమస్యపై పోరాడుతున్నామన్నారు. ఉన్నతాధికారులు పలు హామీలిచ్చినా చర్యలు తీసుకోలేదన్నారు. గతేడాది నవంబర్‌లో కూడా గుంటూరు కలెక్టర్ గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చామని చెప్పారు. ఇటీవల సిఎం చంద్రబాబు ల్యాండ్ గ్యాబ్రింగ్ యాక్ట్ తీసుకొచ్చామని, ప్రభుత్వ, పేదల భూములు అక్రమించిన వారు ఎంతటి వారైనా శిక్షిస్తామని ప్రకటన చేశారని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో ఈనామ్ భూములు ఆక్రమించిన ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం చర్యలు తీసుకోకుంటే ఎన్నికలయ్యాక చట్టపరంగా పోరాటం కొనసాగిస్తామన్నారు. ఆయనవెంట ఎం.రాంబాబు, ప్రసాద్ ఉన్నారు.

లక్ష్మణరావుకు మద్దతుగా పౌరసంస్థలు

ప్రజల పక్షాన గళం వినిపించడానికి గెలిపించాలని పిలుపు

ప్రజాశక్తి-గుంటూరు

మాట్లాడుతున్న కెఎస్ లక్ష్మణరావు



ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికలలో గత రెండు దశాబ్ధాలుగా ప్రజల గొంతుకగా ప్రజావాణిని వినిపిస్తున్న ఎమ్మెల్సీ, ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (పిడిఎఫ్) అభ్యర్థి కె.ఎస్.లక్ష్మణరావును గెలిపించాలని పౌర సంస్థలు విజ్ఞప్తి చేశాయి. జనచైతన్య వేదిక అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి అధ్యక్షతన నగరంలోని ఓ హోటల్లో కె.ఎస్.లక్ష్మణరావుతో ముఖాముఖి సమావేశం మంగళవారం నిర్వహించారు. జనచైతన్య వేదిక, అవగాహన, నేస్తం, రేట్ పేయర్స్ అసోసియేషన్, రాజ్యాంగ చర్చా వేదిక, బిసి సంక్షేమ సంఘం, దళిత బహుజన ఫ్రంట్ తదితర సంస్థల ప్రతినిధులు హాజరై గత 18 ఏళ్లుగా ఎమ్మెల్సీగా శాసన మండలిలో ప్రజాక్షేత్రంలో ప్రజల సంస్థలపై నిరంతరం ఉద్యమిస్తున్న నిష్కళంక ప్రజాసేవకులు కె.ఎస్. లక్ష్మణరావుని గెలిపించుకోవడం అందరి బాధ్యతని అన్నారు. లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ శాసనమండలి రాజకీయ పునరావాసం కాకూడదని, విద్యావంతుల సభగా కొనసాగాలని అన్నారు. పిడిఎఫ్ తరపున ఇప్పటి వరకూ గెలిచిన 14 మంది గత 18 సంవత్సరాలుగా ప్రజల పక్షాన నిలబడి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం అవిరళ కృషి చేస్తున్నారని చెప్పారు. ధన, కుల, మత అధికార ప్రభావాలకు లొంగకుండా నైతిక, సేవా బలాలతో ఉద్యమిస్తున్న కె.ఎస్. లక్ష్మణరావును గెలిపించుకోవాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ సీనియర్ నాయకులు లింగం శెట్టి ఈశ్వరరావు మాట్లాడుతూ వావిలాల గోపాలకృష్ణయ్యను గుర్తుచేస్తూ కె.ఎస్.లక్ష్మణరావు రాబోయే ఎన్నికల్లో కచ్చితంగా గెలుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. అవగాహన కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ మంచి అభ్యర్థిని



కార్మికులు, కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న సిఎంహెచ్ఒ

కారు ఢీకొని జిఎంసి కార్మికురాలు మృతి

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరపాలక సంస్థలో పనిచేస్తున్న ప్రజారోగ్య కార్మికురాలు జి.కొండమ్మ విధి నిర్వహణలో ఉండగా కారు ఢీకొని మృతి చెంది. రోజువారీ విధుల్లో భాగంగా కొండమ్మ మంగళవారం లాంచెస్టర్ రోడ్‌లో శుభ్రం చేస్తుండగా కారు ఢీకొని మతి చెందింది. జిజిహెచ్‌లో కొండమ్మ భౌతిక ఖాయాన్ని సిఎంహెచ్ఒ డాక్టర్ పి.జె.అమృతం, ప్రజారోగ్య అధికారులు సందర్శించారు. ఆమె కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. కొండమ్మ మృతి బాధాకరమని, ఆమె కుటంబానికి నగరపాలక సంస్థ తరపున అండగా ఉంటామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు పేర్కొన్నారు. నగరంలో ఉదయం వేళ విధులు నిర్వహించే ప్రజారోగ్య కార్మికులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఆమె కుటుంబానికి మట్టి ఖర్చులు, ఇన్సూరెన్స్ వేగంగా అందేలా చర్యలు తీసుకోవాలని ప్రజారోగ్య అధికారులను ఆదేశించామన్నారు.

అనుమానాస్పద స్థితిలో ఒకరు మృతి

ప్రజాశక్తి - తెనాలి

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి చెందిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసుల కథనం మేరకు.. పట్టణంలోని రామలింగేశ్వరపేట రాజుల కాలనీకి చెందిన దామర్ల ప్రకాశరావు (55) ఒంటరిగా నివసిస్తున్నాడు. ఇంటి నుండి దుర్వాసన వస్తుండడంతో చుట్టుపక్కల వాళ్లు పోలీసులకు మంగళవారం రాత్రి సమాచారమిచ్చారు. పోలీసులు వెళ్లి చూడగా బాత్రూమ్‌లో పడి మృతి చెంది ఉన్నాడు. మృతదేహాన్ని జిల్లా వైద్యశాల మార్చురీకి తరలించారు. వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు.



పట్టుబడ్డ నిందితులతో పోలీసులు

గంజాయి, మత్తు పదార్థాలు స్వాధీనం

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరులోని బృందావన్ గార్డెన్స్, గోరంట్లలో గంజాయి, నార్కోటెక్ మత్తు పదార్థాలను విక్రయిస్తున్న 9 మందిని మంగళవారం అరెస్టు చేసినట్లు ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ కె.శ్రీనివాసులు తెలిపారు. 10 గ్రాముల మత్తు పదార్థాలు, కిలో గంజాయి స్వాధీనం చేసుకున్నామన్నారు.

నులకపేటలో భారీ చోరీ

ప్రజాశక్తి-తాడేపల్లి : తాడేపల్లి పట్టణంలోన నులకపేటలో భారీ దొంగతనం జరిగింది. కుటుంబ సభ్యులు ఊరెళ్ళిన అదును చూసుకుని దుండగులు ఇంటి తలుపులు పగల కొట్టి, లోపల ఉన్న బీరువాలోని సుమారు 70 గ్రాముల బంగారం, (చైన్, నక్లెస్, తదితర వస్తువులు) దొంగలు ఎత్తుకుపోయినట్టు బాధితుడు ఇరిగేషన్ శాఖ విశ్రాంత ఉద్యోగి కూరపాటి నాగరాజు తాడేపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తాడేపల్లి సిఐ బత్తులకళ్యాణ్ రాజు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పలు ప్రాంతాల్లో పోలీస్ పెట్రోలింగ్

తాడేపల్లి ఎస్ఐ జె.ఎస్.రావు ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి సీతానగరం పుష్కర ఘాట్లు, రైల్వే బ్రిడ్జి సమీపంలో తమ సిబ్బందితో కలిసి పోలీస్ పెట్రోలింగ్ నిర్వహించారు. ఈ ప్రాంతంలో తరచూ చిన్నపాటి దొంగతనాలు జరుగుతుండడంతో ఈ చర్యలు చేపట్టారు.

రోడ్లపై వ్యర్థాలు వేస్తే 1 నుండి భారీ ఫైన్లు

ప్రజాశక్తి-గుంటూరు

వచ్చేనెల ఒకటో తేదీ నుండి గుంటూరులో రోడ్లమీద వ్యర్థాలు వేసే కమర్షియల్ సంస్థలకు భారీ మొత్తంలో అపరాధ రుసుం విధించాలని, స్వచ్ఛ గుంటూరుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని నగర కమిషనర్ పి.శ్రీనివాసులు స్పష్టం చేశారు. మంగళవారం జిఎంసి కౌన్సిల్ సమవేశ మందిరంలో ప్రజారోగ్య విభాగం అధికారులు, కార్యదర్శులతో పారిశుధ్య పనులు, ట్రేడ్‌లైసెన్స్‌లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. వాణిజ్య సంస్థల నుండి వ్యర్థాల సేకరణకు పటిష్ట చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి కమర్షియల్ సంస్థ నుండి సదరు ఏజన్సీనే వ్యర్థాలు సేకరణ చేయాలని, ప్రజారోగ్య కార్మికులు చేయడానికి వీలు లేదన్నారు. బుధవారం నుండి వార్డు సచివాలయం పరిధిలో ప్రతి సంస్థకు వ్యర్థాలను సేకరణ ఆయా సంస్థలకే ఇవ్వాలని చెప్పారు. ఏప్రిల్ 1వ తేదీ నుండి ఇళ్లల్లోని వారు కూడా ప్రజారోగ్య కార్మికులకే వ్యర్థాలను అందించాలని, రోడ్లు, డ్రెయిన్లు, ఖాళీ స్థలాల్లో వ్యర్థాలు వేస్తే అపరాధ రుసుం విధిస్తామని అన్నారు. ఈనెల 25 నాటికి కార్మికుల రేషనలైజేషన్, ట్రాక్టర్లు, కాంపాక్టర్లు, పుష్‌కాట్స్, ఈ-ఆటోలు, బిన్స్ కేటాయింపు పూర్తి చేయాలని సిఎంఓహెచ్, ఎంహెచ్‌ఓలను ఆదేశించారు. సమావేశంలో సిఎంఓహెచ్ఓ డాక్టర్ పిజె అమృతం, ఎంహెచ్ఓ రవిబాబు, వెటర్నరీ సర్జన్ డాక్టర్ వెంకటేశ్వర్లు, ఏఎంహెచ్‌ఓలు రాంబాబు, ఆనందకుమార్ పాల్గొన్నారు.

జిఎంసి ఉద్యోగులకు ఆదాయ పన్నుపై అవగాహన

ఇన్‌కంట్యాక్స్ చెల్లిస్తున్న ప్రతి ఉద్యోగి ఎంత, ఎందుకు చెల్లిస్తున్నది సమగ్రంగా తెలుసుకోవాల్సిన అవసరం ఉందని ఇన్‌కంట్యాక్స్ అదనపు కమిషనర్ యన్.సుప్రియ అన్నారు. మంగళవారం జిఎంసి కౌన్సిల్ సమావేశ మందిరంలో జిఎంసి అడిషనల్ కమిషనర్ చల్లా ఓబులేసుతో కలిసి జిఎంసి ఉద్యోగులకు ఇన్‌కంట్యాక్స్ రిటన్స్‌పై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. సుప్రియ మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఉద్యోగి బాధ్యతగా



తనకు వచ్చే ఆదాయంలో ఇన్‌కంటాక్స్ నిబంధనల ప్రకారం పన్ను చెల్లించాలన్నారు. అవగాహనా రాహిత్యంతో రిటర్న్ సబ్మిట్ చేస్తే, వాటిని స్ర్క్యూట్నీ చేసే సమయంలో తప్పులు బయటపడితే, అపరాధ రుసుం విధించటమే కాకుండా, ప్రాసిక్యూషన్ కూడా చేస్తారన్నారు. ఇన్‌కంటాక్స్ తక్కువ వేయిస్తామని తప్పుడు మార్గంలో రిటర్న్ సబ్మిట్ చేయకూడదని, నిబంధనల ప్రకారం మనం ఎంత చేలించాలో అంతే చెల్లించాలన్నారు. అంతేకాక నగర పాలక సంస్థ సచివాలయ కార్యదర్శుల ద్వారా కూడా ఇన్‌కం ట్యాక్స్ రిటర్న్ సబ్మిట్ చేసేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. సదరు సమావేశంలో ఆదాయ శాఖ డిప్యూటి కమిషనర్ యన్.యస్.లలిత, అసిస్టెంట్ కమీషనర్ డి. వేణుగోపాల్, జిఎంసి డిప్యూటి కమిషనర్ డి. శ్రీనివాసరావు, సెక్రెటరీ పి. శ్రీనివాసరావు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రాజకీయ కక్షతోనే నిర్మాణాల నిలుపుదల : మురళి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు జ్యూట్ మిల్లు స్థలంలో తాను నిర్మిస్తున్న గ్రీన్ గ్రేస్ అపార్టుమెంట్‌ను నిర్మాణాలను నిలుపుదల చేసేందుకు పొన్నూరు ఎమ్మెల్యే దూళిపాళ్ల నరేంద్రకుమార్ అధికారులపై వత్తిడి తెస్తున్నారని, ఈ వ్యవహారంలో తాను న్యాయపోరాటం చేస్తానని భజరంగ్ ఇన్‌ఫ్రా అధినేత అంబటి మురళీ అన్నారు. మంగళవారం రాత్రి స్థానిక హోటల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. నిర్మాణాలకు రైల్వే అనుమతులు అవసరం లేదని కూటమి ప్రభుత్వం ఇచ్చిన జీవోలు గుంటూరులో అమలు కావడం లేదన్నారు. తాను 2024 అసెంబ్లీ ఎన్నికల్లో వైసిపి తరుపున పోటీ చేయడం వల్ల కక్ష సాధింపుతోనే గ్రీన్‌గ్రేస్‌లో నిర్మాణాలను ఆపాలని ప్రయత్నిస్తున్నారని అన్నారు. గ్రీన్ గ్రేస్ అపార్ట్మెంట్‌పై హైపవర్ కమిటీని నియమించాలని మంత్రి నారాయణకు ఆయన విజ్ఞప్తి చేశారు. తమ నిర్మాణాలకు అన్ని అనుమతులు ఉన్నాయని, రైల్వే అనుమతులు రావాల్సి ఉందని, అయితే కొత్త జీవో ప్రకారం రైల్వే అనుమతి కూడా అవసరం లేదన్నారు. కానీ నిబంధనల ప్రకారం రైల్వే ట్రాక్‌కు దూరంగా నిర్మాణాలు చేసినా రైల్వేశాఖపై నరేంద్రకుమార్ వత్తిడి తెచ్చి అనుమతి రాకుండా చేశారని ఆరోపించారు. ఈవిషయంలో న్యాయస్థానం తీర్పుకు కట్టుబడి ఉన్నామన్నారు. 90 శాతం నిర్మాణాలు పూర్తయిన ప్రాజెక్టును ఆపటం ధర్మం కాదన్నారు. గుంటూరు నగరంలో కార్పొరేషన్ అభ్యంతరం వ్యక్తం చేసిన అనేక బహుళ అంతస్తుల భవనాలు నిర్మాణంలో ఉన్నా ఒక్క గ్రీన్ గ్రేస్ అపార్ట్మెంట్ నిర్మాణం ఆపటం వెనుక రాజకీయ కోణం ఉందని విమర్శించారు.



వర్సిటీని సందర్శించిన బొటానికల్ సర్వే బృందం

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయాన్ని బొటానికల్ సర్వే ఆఫ్ ఇండియా కు చెందిన శాస్త్రవేత్త డాక్టర్ శంకర్రావు, జువాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా కు చెందిన శాస్త్రవేత్తలు డాక్టర్ దీప జై శవల్ , డాక్టర్ రాజమోహన్ లు మంగళవారం సందర్శించారు. వర్సిటీలోని వక్ష, సూక్ష్మజీవ శాస్త్రం, ఫారెస్ట్రీ , జంతుశాస్త్ర విభాగాలను సందర్శించి విద్యార్థులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫారెస్ట్రీ ,వక్ష ,జంతు శాస్త్ర విభాగాలలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ తర్వాత బొటానికల్ సర్వే ఆఫ్ ఇండియా, జువాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా సంస్థల్లో పరిశోధన తో పాటు ఉపాధి అవకాశాలను విద్యార్థులకు వివరించారు. అనంతరం విభాగాధిపతి ఆచార్య కే.మల్లికార్జున తో సమావేశమై పశ్చిమ కను మలు, మడ అడవులలో ఏపీ బయోడైవర్సిటీ బోర్డు కార్యక్రమాలను తెలియజేశారు. అనంతరం ఇన్చార్జి వీసీ ఆచార్య కే.గంగాధరరావు, ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలంను కలిశారు. బయోడైవర్సిటీ నిర్వహిస్తున్న కెపాసిటీ బిల్డింగ్ కార్యక్రమాన్ని గూర్చి తెలియజేశారు. ఈ సమావేశానికి అనుమతి ఇచ్చినందుకు వర్సిటీ అధికారులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఏపీ బయోడైవర్సిటీ బోర్డు తో అవగాహన ఒప్పందం చేసుకునేందుకు సూత్రప్రాయంగా అంగీకరించారు. కార్యక్రమంలో ఆచార్య వెంకటేశ్వర్లు, ఆచార్య రామచంద్రన్, ఆచార్య వెంకటరత్న మ్మ, ఆచార్య ఉమామహేశ్వరరావు, ఆచార్య ఎస్ఎం ఖాసిం, డాక్టర్ తిరుపతిరావు, డాక్టర్ కే బాబు, డాక్టర్ నాగరాజు ,డాక్టర్ మిధున్, డాక్టర్ బాలరాజు, డాక్టర్ విజయ్ పాల్గొన్నారు.

కెఎల్‌యులో జాతీయ స్థాయి చిత్రమేళా

ప్రజాశక్తి తాడేపల్లి రూరల్

కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీ స్టూడెంట్ ఆక్టివిటీ సెంటర్ ఆధ్వర్యంలోని ఫిల్మ్ టెక్నాలజీ క్లబ్ ఎంతో ప్రతిష్టాత్మకంగా సోమవారం నిర్వహించిన చిత్రమేళాకు విశేష స్పందన లభించింది. వివిధ విశ్వవిద్యాలయాల విద్యార్థులు షార్ట్ ఫిలిమ్స్, లఘు చిత్రాలు, ఫోటోగ్రఫీ, రీల్స్ తయారీ పోటీల్లో తమ సృజనాత్మకతను, ప్రతిభను ప్రదర్శించారు. ముఖ్య అతిథిగా సినీ అసిస్టెంట్ డైరెక్టర్ కళ్యాణ్ కడ్డాల హాజరై మాట్లాడుతూ చిత్రపరిశ్రమపై ఇష్టం, అభిరుచి ఉంటే సినీ రంగంలోకి రావడానికి అవకాశాలు ఉన్నాయని, అందుకు తన సహకారం అందిస్తానని చెప్పారు. అత్యంత ప్రతిభ కనబరిచిన వారికి విద్యార్థి వ్యవహారాల డీన్ ప్రొఫెసర్ కె.ఆర్.ఎస్. ప్రసాద్, విద్యార్థి సలహాదారుఖాన్, అసోసియేట్ డీన్ శ్రీధర్, పావని బహుమతుల అందజేశారు. షార్ట్‌ఫిల్మ్ విజేతలు మార్పు అనే అంశంపైన విజ్ఞాన్ యూనివర్సిటీ విద్యార్థులు ప్రథమ బహుమతిని గెలుచుకోగా, ద్వితీయ బహుమతిని కెఎల్ విశ్వవిద్యాలయం (ఇచ్చాదారి), తృతీయ బహుమతిని నిట్ తాడేపల్లిగూడెం (ది బ్లైండ్) గెలుచుకున్నారు. స్టూడెంట్ యాక్టివిటీ సెంటర్ డైరెక్టర్ పి.సాయివిజయ్, ప్రొఫెసర్ శ్యాంసుందర్, ప్రొఫెసర్ రాజా, బికాస్ శర్మ, ఫిలిం టెక్నాలజీ క్లబ్ లీడ్ అమిష్‌కుమార్, ఆర్యని విద్యార్థి నిర్వాహకులుగా వ్యవహరించారు. కార్య క్రమంలో వర్శిటీ ఇంచార్జి వైస్‌చాన్సులర్ డాక్టర్ కె.రాజ శేఖరరావు, ప్రోవైస్ చాన్సులర్లు డాక్టర్ ఎవిఎస్.ప్రసాద్, విద్యార్థి సంక్షేమ విభాగం ఇంచార్జి డీన్ డాక్టర్ కెఆర్ఎస్. ప్రసాద్, సాక్ డైరెక్టర్ పి. సాయివిజయ్ పాల్గొన్నారు.

అన్ని తరగతులకూ మేలు చేసేలా బడ్జెట్ : కేంద్ర మంత్రి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఇటీవల పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ అన్ని తరగతులకు మేలు చేస్తుందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు అన్నారు. కేంద్ర బడ్జెట్‌పై వివిధ తరగతులకు చెందిన మేధావుల సదస్సు హిందూ ఫార్మసీ కళాశాలలో మంగళవారం జరిగింది. సదస్సుకు బిజెపి జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు అధ్యక్షత వహించారు. మంత్రి మాట్లాడుతూ భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చేలా బడ్జెట్ ప్రవేశ పెట్టారని, అన్ని వర్గాల వారికి మంచి చేసేలా సాహసోపేతంగా నిర్ణయాలు తీసుకున్నారని అన్నారు. వ్యవసాయ రంగంలో అభివృద్ధి, పారిశ్రామిక, విద్య, వైద్యం పై దృష్టి సారించారని చెప్పారు. దేశంలో వెనుకబడిన 100 జిల్లాలు ఎంచుకుని ధన ధాన్య పథకం ద్వారా విత్తనాల నుంచి మార్కెట్ సౌకర్యాల వరకూ కల్పించేలా చర్యలు తీసుకున్నారని తెలిపారు. రైతుల రుణ పరిమితి రూ.5 లక్షలకు పెంచారన్నారు. చిన్న మధ్య తరహా పరిశ్రమలకు ప్రోత్సాహకాలు ఇవ్వటం ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగు పరుస్తున్నారని తెలిపారు. ఎంఎస్ఎంఈ లకు క్రెడిట్ కార్డులు జారీ చేశామన్నారు. ఆదాయపు పన్ను పరిమితిని రూ.12 లక్షల వరకు పెంచడం వల్ల మధ్య తరగతి ప్రజలకు ఎంతో మేలు జరిగిందన్నారు. రాష్ట్రానికి విభజన హామీలు అమలు చేయటంతో పాటు వివిధ పథకాలకు ప్రత్యేకంగా నిధులు కేటాయించారని అన్నారు. వైసిపి ప్రభుత్వం చేసిన తప్పుల వల్ల జల జీవన్ మిషన్‌లో రూ.15 వేల కోట్లు నష్టం జరిగిందని, చంద్రబాబు విజ్ఞప్తితో ఈ పథకాన్ని కేంద్రం మరో ఏడాది పొడిగించిందని అన్నారు. పోలవరం



మాట్లాడుతున్న కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు

ప్రాజెక్టుకు రూ.12 వేల కోట్లు, అమరావతి రాజధాని నిర్మాణం కోసం రూ.15 వేల కోట్ల ప్రత్యేక బడ్జెట్‌లో కేటాయించారని చెప్పారు. హడ్కో ద్వారా రాజధాని నిర్మాణం కోసం రుణం ఇచ్చేలా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ ఏర్పాటు పనులు మొదలయ్యాయని వివరించారు. విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణ జరగకుండా ఆపవేశామన్నారు. సదస్సులో ఎమ్మెల్యేలు గల్లా మాధవి, దూళిపాళ్ల నరేంద్రకుమార్, నశీర్ అహ్మద్, బి.రామాంజనేయులు, బిజెపి నాయకులు జె.రంగరాజు, వి.జయప్రకాష్ నారాయణ, ఎస్.అరుణ, జనసేన జిల్లా అధ్యక్షులు జి.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

మిర్చికోత కూలీకి పాముకాటు

ప్రజాశక్తి - అచ్చంపేట : మిర్చి పొలంలో పనులకు వెళ్లిన మహిళా కూలీ పాము కాటుకు గురైన ఘటన ఆర్‌కెజి పాలెం పొలాల్లో మంగళవారం జరిగింది. ఆర్‌కెజి పాలేనికి చెందిన డేగల నాగేశ్వరావు పొలంలో మిర్చి కోతకు కోసేం దుకు వెళ్లిన సిద్ధి లక్ష్మీతిరుపతమ్మను పాము కాటేయడంతో వెంటనే అచ్చంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. డాక్టర్ సిహెచ్ స్రవంతి ప్రథమ చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం 108 ద్వారా సత్తెనపల్లికి పింపించారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు బంధువులు తెలిపారు.



GENERAL NOTICE

IN THE COURT OF HON'BLE CIVIL JUDGE (SENIOR DIVISION) AT GURAZALA.

I.P No: 1 / 2025

BETWEEN :

Yarramsetty Sambasiva Rao. ...Petitioner

And

1)Garika China Masthnaiah,2)Naredla Kotiah,3) Thota Veraiah,4)Gajjala Nagamani,5)Ganna Chinna Bangariah,6)Gopathi Ramaswami,7)Thota Anji,8) Gopathi Nageswara Rao,9)Gopathi Nagalakshmi,10) Bathi Lakshmamma,11)Yarramsetty Srinivasa Rao, 12)Sani Venkatramma,13)Sani Koteswararao, 14)Muppavarapu Adilakshmi,15)Thota Ramaiah,16) Javisetty Pedda Veeramma,17)Thota Narasamma, 18)Dongari Masthanaiah,19)Thota Umamahe-Swarudu,20)Maddu Venkaiah,21)Sani Chandra Mallalah, 22)Javisetty Thiparaiah,23)Thota Sethamma,24)Karempudi Gopal,25)Sani Srinu,26) Yerramsetty China Kotamma,27)Sani Veeraiah,28) Sani Bramhaiah,29)Kakunuri Triparamma,30)Thota Anjaneyulu,31)Sani Adilakshvamamma,32)Bathi Kasamma,33)Chinta Galamma,34)Thota Venkata Ramaiah, 35)Javisetty Srinu,36)Javisetty Sankariah, 37)Gopathi Venkata Narasaiah,38)Gopathi Kameswara Rao, 39) Yerramsetty Narayanamma,40) Yerramsetty Kumari,41)Javisetty China Gopaiah,42) Gopathi Veereswara Rao,43)Javisetty Lingaiah,44) Sani Nagamani,45)Thota Chandraiah,46)Chintha Narayana,47)Gopathi Ramarao, 48)Thota Veeramalliah, 49)Sani Venkata Lakshmamma, 50) Sani Thirupathamma, 51)Sani Veerra Bramham,52) Sani Mahanandi, 53)Sani Papa Rao,54)Dongari Mahalakshmama,55)Goli Maraiah,56)Gopathi Ramakrishna,57)Thota Chembhaiah,58)Thota Narasimhaiah, 59)Chinta Veeramma,60)Kakunuri Koteswara Rao, 61)Dongari Venkateswarlu,62) Chinta Nagalakshmamma, 63)Muppavarapu Pullarao,64)Gudibandla Siva,65)Kakunuri Kasamma, 66)Yarramsetty Eswara Rao,67)Thota Veeramma,68)Chinta Pedda Anji,69)Javisetty Anasuryamma,70)Bathi Venkateswaramma,71) Kakunuri Chandraiah,72)Javisetty Nageswara Rao, 73)Chillamcherla Krishnamurthy,74)Yerramsetty Venkateswarlu, 75)Garika Anji, All are R/o.Gundlapadu(V), Veldurti(Md), Palnadu Dt.,76) Thota Achaiah,77)Ganna Bangaraiah,78)Thota Venkatakumari,79)Thota Lingaiah,80)Sani Chandramma,Sirigiripadu(Vil),Veldurthy(Md), Palnadu Dist.81) Kistaboina Ankeswara Rao, 82)Sani Adilakshvamma, 83) Panthangi Sivavara Prasad, 84)Gunda Purna Chandra Rao, 85)Goorla Subba Rao,86)Sri Poleramma Nursery, Gundlapadu, 87)Dongari Galaiah, 88)Dongari Palankamma, 89) Sani Bramham, 90)Sri Mallikarjuna Trades, Macherla, 91) Sri Sai Durga Seeds, Macherla, 92)Kurella Narayanamma,93)Javisetty Lingaiah,94) Yerramsetty Srinivasarao,95)Gopathi Veeraiah,96) Chintha Nageswara Rao,97)Kotha Pedda Srinivasa Rao,98)Hanuman Agencies, Macherla,99)Rama Traders,Macherla,100)Thotakura Nageswara Rao,R/o.Mutukuru(Vil),Durgi(Md), Palnadu Dist.101)Maram Srinivasa Rao,102)Yerramsetty Pullaiah,103)Sani Lakshmaiah,104)Kotha Chinna Srinu,105)Venkata Ranga Rao,106)Kattamuri Mallikarjuna Rao,107)Thota Siva,108)Thota Anji, 109)Swal Corporation Ltd., D.No.54/20/4/3,Plot No.40,Gurunanak Colony, Vijayawada,110)Anu Products Ltd., Vijayawada,16/195A,near I.L.t.d Co., Opp.Agricultural market yard, Mahendra Nagar,Gollapudi, Vijayawada,111)Krysta Crop Solutions Pvt. Ltd, Guntur,112)Javisetty Lakshmamma, 113)Sani Anji,114)Thota Balachandrudu,115) Chintha Raju, 116)The Official Receiver,Dt.Court Complex,Guntur. ... Respondents

Note:R-1 to R-75, 81, 82, 86, 89, 92 to 96, 102,103, 107, 108, 112 to 115 Are R/o.Gundlapadu(Vil), Veldurthy(Md),Palnadu Dist.,

R-76 to R-79, 88, are R/o.Rachamallapadu(Vil), Veldurthy (Md), Palnadu Dist.

R-83 to 85, 90, 91, 97 to 99, 101, 104 to 106, Are R/o. Macherla (Town & Md) , Palnadu Dist.

పై నెంబరు ఐ.పి.లోని పిటీషనరు తనను ఇన్ సాల్వెంట్‌గా డిక్లేర్‌చేయమని దాఖలు చేయగా సదరు పిటీషన్‌పై ఎవరికైన అభ్యంతరములు ఉంటే తెలుపుకొన వలసినదిగా శ్రీ కోర్టు వారు జనరల్ నోటీసు నిమిత్తం **ది:07-03-2025కి** వాయిదావేసి నారు. కావున ఆరోజున **ఉ॥గం॥10:30ని॥**లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీతరపు వకీలు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే మీ పరోక్ష మున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు).

వాయిదా తేది: 07-03-2025

JAKKA CHENNAKESAVA RAO
Advocate for Petitioner,
Gurazala, Palnadu District. Cell: 9885134858

మహారాజశ్రీ చీరాల సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో.

E.P.No.23/2024

IN

I.A.No.170/2021

IN

H.M.O.P.No.40/2021.

బిట్వీన్:

కాగిత సౌగంధి మరియు ఇంకొకరు ...డిక్రీ హెూల్డర్.

వర్సెస్

కాగిత కుమార్ రాజా ... J.Dr.

To:

కాగిత కుమార్ రాజ, S/o. యేసుపాదం, హిందూ, వయస్సు 60 సంవత్సరాలు, సీనియర్ ఆడిటర్, స్టేట్ ఆడిట్ డిపార్ట్మెంట్, FLOT నెం.6, హర్ష అపార్ట్‌మెంట్, అరండల్ పేట, గుంటూరు.

పై నెంబర్ EPలో డిక్రీ హెూల్డర్ మీ మీద మీ యొక్క శాలరీ అటాచ్ మెంట్ కోసం EP దాఖలు చేసి వున్నారు. సదరు EP లో మీకు ఎన్ని మార్లు నోటీసులు పంపిన సదరు నోటీసులు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు అని శ్రీ కోర్టు వారు భావించి సదరు నోటిసులు ఈ ప్రకటన ద్వార జారి అగుటకు ఉత్తర్వులు జారీచేసి యున్నారు. కావున మీకు పై నెంబర్ గల EPలో ఎటువంటి ఆక్షేపణలు ఉన్న ఎడల ది.28-02-2025 ఉదయం 10.30 నిమిషాలకు పై కోర్ట్ వారి ఎదుట మీరు గాని మీ తరపున న్యాయవాది గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోనవలసినది. లేని యేడలపై EPమీ పరోక్షమున విచారించి తిర్మనింపబడునని తెలియ పరచడం అయినది.

// కోర్ట్ వారి ఉత్తర్వుల మేరకు //

హియరింగ్ తేది : 28-2-2025.

ఇట్లు
శ్రీకాంత్ ఠాకూర్,
రామకృష్ణ ఠాకూర్,
యం.అశోక్ కుమార్,
ఆర్.మోహనరాణి,
యం.రామకృష్ణ,
న్యాయవాదులు,
c/o. THAKUR'S OFFICE,
చీరాల.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS AT :: NARASARAOPET DISPUTE. No. 27 /2018

Between:-

Kapil Chits (Kosta) Pvt. Ltd, Chilakaluripet Branch, Rep. By it's Assistant Division Manager, ...Disputant

And

Keerthi China Anjaneyulu **& Others** ….Opponents

Notice to Opponents 1 TO 4

1.Keerthi China Anjaneyulu, S/o. Srinivasa Rao, Hindu, Aged about 31 Years, R/o. D. No: 1-119, Main Road, Opp. Petrolbunk, Kotappa konda, Narasarao pet, Guntur District. (Opponent-1)

2.Keerthi Lakhsmi Mohan Rao, S/o. China Anjaneyulu, aged about 47, R/o D.no 22-502, Subbaiah Thota, Gandhi pet, Chilakaluripet, Guntur District. (Opponent-2)

3.Kumbha Venkata Ratnam, W/o. Devarakonda Pothu Raju (late), aged about 51 years, R/o D.no 15-11-33/10, Nandamuri colony 1st lane, Guntur District. (Opponent-3)

4.Vipparla Aseervadam, S/o. Bollaiah, aged about 54 year, R/o D.no 4- 134, Main road, Near Church, Sc Colony, Thubadu, Guntur District. (Opponent-4)

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Chit Registrar ordered notice to all of you and posted the case to 01-03-2025 for your appearance. So all of you are here by requested to appear before the office of Honourable Deputy Registrar of Chits Narasaraopet Palnadu District.On 01-03-2025 at 10-30 A.M. in person or through your Advocate, failing which the matter will be decided in your absence.

(By order of the Honourable Deputy Registrar)

Hearing Date:01-03-2025

J.SRINIVASA REDDY.,
Advocate
NARASARAOPET

విద్యుత్ తీగలు పెట్టిన ముగ్గురిపై కేసు

ప్రజాశక్తి-ఈపూరు

అడవి జంతువులను వేటాడేందుకు విద్యుత్ తీగలను ఏర్పాటు చేయగా అది తగిలి రైతు చీదా సుబ్బారావుకు తీవ్ర గాయాలు కాగా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. బాధితుడు చీదా సుబ్బారావు సోదరుడు శ్రీనివాసరావు ఫిర్యాదు మేరకు పోలీసులు ముగ్గురిపై మంగళవారం కేసు నమోదు చేశారు. నకరికల్లు మండలం కుంకలగుంటకు చెందిన కొల్లి సైదారావు బద్రుపాలెం సమీపంలోని వేరే వ్యక్తులకు సంబంధించిన పొలాలకు పర్యవేక్షకుడిగా ఉన్నాడు. సైదారావు ఈపూరు మండలం భద్రుపాలేనికి చెందిన మరో ఇద్దరితో కలిసి పొలాలకు సమీపంలోని సంజీవకొండ దిగువ భాగంలో అడవి జంతువులు వేటాడేందుకు భూమికి రెండు అడుగుల ఎత్తులో విద్యుత్ తీగలు ఏర్పాటు చేసి కొంతకాలంగా అడవి జంతువులను వేటాడుతున్నారు. సుబ్బారావు తన రెండెకరాల్లో కంది సాగు చేయగా దాన్ని చూసుకోవడానికి వెళ్లిన సందర్భంగా వేటగాళ్ల అమర్చిన విద్యుత్ తీగలు తగిలి తీవ్ర గాయాలై ప్రాణాపాయ స్థితిలో గుంటూరులో చికిత్స పొందుతున్నాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎం.ఉమామహేశ్వరరావు తెలిపారు. ఇదిలా ఉండగా విద్యుత్ తీగలను అక్రమంగా ఏర్పాటు చేసి అడవి జంతువులను వేటాడుతుంటే అటవీ శాఖాధికారులు నిర్లక్ష్యంగా ఉంటున్నారనే విమర్శలు వస్తున్నాయి. కాగా కేసు విచారణ జరుగుతుండగానే సుబ్బారావు గాయపడిన ప్రాంతంలో విద్యుత్ తీగలు కర్రలతో పాటు ఆ ప్రాంతంలో ఆనవాళ్లనూ అటవీ సిబ్బంది తొలగించడంపైన భిన్న వాదనలు వస్తున్నాయి.

గుండెపోటుతో హోంగార్డ్ మృతి

ప్రజాశక్తి - తెనాలి : స్థానిక రూరల్ పోలీస్ స్టేషన్లో హోంగార్డుగా పనిచేస్తున్న ఎద్దు శ్రీను (52) పాండురంగపేటలో నివాసం ఉంటారు. ఆయన మంగళవారం గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన ఆస్పత్రికి తరలించగా అప్పటికే అతను మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. 1994లో హోంగార్డుగా బాధ్యతల్లో చేరిన ఆయనకు భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. భౌతికకాయాన్ని సబ్ డివిజన్ పరిధిలోని పోలీస్ అధికారులు, సిబ్బంది సందర్శించి నివాళులర్పించారు.



జనరల్ నోటీసు

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్‌జడ్జి (జూనియర్ డివిజన్), నరసరావుపేట

ఓ.యస్. నెం. 54/2022

బిట్వీన్ :

ఎస్‌కె.అమీనాభి .... పిటీషనర్

అండ్

ఎస్‌డి. ఉమర్ .... రెస్పాండెంట్

సదరు పై నెంబరు దావాలోని ప్రతివాది అయిన మీకు శ్రీ పై కోర్టు నుండి అనేక పర్యాయములు దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది. 6-03-2025 కి వాయిదా వేసినారు. కావున సదరు వాయిదా తేదీన ఉదయం గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా కానీ లేక మీ న్యాయవాది గారి ద్వారా కానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేని యెడల మీ పరోక్షమందు శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం తీర్మానించ బడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదాతేది : 06-03-2025

ఇట్లు
షైక్ నాగూర్ హుస్సేన్
యేలూరి శివకుమార్,
పిటీషనర్ తరఫు న్యాయవాదులు,
సెల్ : **9032188814, 9849062977**

మహారాజశ్రీ అద్దంకి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No: 93/2015

సిద్ధి హనుమంతాచారి .... వాది

Vs

సిద్ధి కోటేశ్వరమ్మ మరియు 9 మంది.. ప్రతివాదులు

To

D8)

సిద్ధి లోకశివసాయి తండ్రి శ్రీనివాసాచారి, పెదరెడ్డిపాలెం (గ్రామం), నరసరావుపేట (మండలం), పల్నాడు(జిల్లా)

పై నంబరు దావాలో మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినప్పటికీ తీసుకొనకుండా కాలయాపన చేస్తున్నందున ఈ నోటీసు ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా పై నంబరు దావా తే 07-3-2025 దికి మీ నోటీసు నిమిత్తం వాయిదా అయివున్నది. కావున మీరు పై తేదిన పై కోర్టు వారి ఎదుట ఉదయం గం.10.30 ని.లకు స్వయముగా గానీ, లేక వకీల్ ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానం చేయబడునని తెలియజేయడమైనది.

// శ్రీ కోర్ట్ వారి అనుమతితో //

అద్దంకి:

తేది :17-02-2025

ఇంటూరి హనుమంతరావు బి.కాం. బిఎల్,
వాదితరుపు అడ్వకేట్ అద్దంకి
సెల్ నెం 98490 45636

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS AT :: NARASARAOPET DISPUTE. No. 28 /2018

Between:-

Kapil Chits (Kosta) Pvt. Ltd, Chilakaluripet Branch, Rep. By it's Assistant Division Manager, ...Disputant

And

Vadlamudi Uma Devi **& Others** ….Opponents

Notice to Opponents 1 TO 5

1.Vadlamudi Uma Devi,W/O Vadlamudi Hari Krishna,Aged About 35 Yrs,D.No 19-224, 2nd Ward Near Bramham Gari Temple, Bitra Vari Street, Chilakaluripet, Guntur (Dt). (Opponent-1)

2.Vadlamudi Hari Krishna,S/O Koteswararao, Aged About 38yrs D.No.19-224,2nd Ward Near Bramham Gari Temple, Bitra Vari Street, Chilakaluripet, Guntur(Dt). (Opponent-2)

3.Kagithala Jhon,S/O Sundara Rao,Aged About 52yrs, D.No 12-436, Sinivas Colony 1st Lane, Chilakaluripet, Guntur (Dt). (Opponent-3)

4.Vadlamudi Naga Malleswara Rao,S/O Kumara Swamy,Aged About 53 Yrs D.No 4-7-66, 13th Ward S.N.P Colony, Bapatla, Guntur (Dt). (Opponent-4)

5.Mallela Rama Rao S/O Venkateswara Rao,Aged About 38yrs, D.No 8-38/21, Chinchala Donka, Piduguralla, Guntur (Dt). (Opponent-5)

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Chit Registrar ordered notice to all of you and posted the case to 01-03-2025 for your appearance. So all of you are here by requested to appear before the office of Honourable Deputy Registrar of Chits Narasarao pet Palnadu District.On 01-03-2025 at 10-30 A.M. in person or through your Advocate, failing which the matter will be decided in your absence.

(By order of the Honourable Deputy Registrar)

Hearing Date:01-03-2025

J.SRINIVASA REDDY.,
Advocate
NARASARAOPET

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS AT :: NARASARAOPET DISPUTE. No. 45 /2018

Between:-

Kapil Chits (Kosta) Pvt. Ltd, Chilakaluripet Branch, Rep. By it's Assistant Division Manager, ...Disputant

AND

Konuri Vijaya Lakshmi **& Others** ….Opponents

Notice to Opponents 1 TO 5 1.Konuri Vijaya Lakshmi, W/O. Sambasiva Rao, Aged About 44 Years, Properties, R/O. D. No. 16-4-34/3, Salamgari Thota, Purus hothapatnam, Chilakaluripeta,Guntur District. (Opponent-1)

2.Konuri Sambasiva Rao, S/O. China Hanumaiah, Aged About 55 Years, Secondary Grade Teacher, Mpp School(H.E), Edavalli, R/O. D. No. 16-4-34/3, Salamgari Thota, Purushothapatnam, Chilakaluripeta,Guntur District. (Opponent-2)

3.Singu Naga Malleswari, W/O. Sri Hari Rao, Aged About 50 Years, Secondary Grade Teacher, Mpp School, Lingamguntla, R/O D. No. 4-202, 5th Lane, Pandaripuram, Chilakaluri peta, Guntur District. (Opponent-3)

4.Singu Amarnath, S/O. Madana Mohan Rao, Aged About 48 Years, Secondary Grade Teacher, Mpp School, Mydavolu, Yadlapadu Mandal, R/O D. No. 3-315, 8th Lane, Pandaripuram, Chilakaluripeta, Guntur District. (Opponent-4)

5.Guntu Srinivasa Rao, S/O. Rama Murthy, Aged About 49 Years, Secondary Grade Teacher, Mpp School, Murikipudi, R/O D. No. 3-433, 8th Lane, Pandaripuram, Chilakaluripeta, Guntur District. (Opponent-5

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Chit Registrar ordered notice to all of you and posted the case to 01-03-2025 for your appearance. So all of you are here by requested to appear before the office of Honourable Deputy Registrar of Chits Narasaraopet Palnadu District.On 01-03-2025 at 10-30 A.M. in person or through your Advocate, failing which the matter will be decided in your absence.

(By order of the Honourable Deputy Registrar)

Hearing Date:01-03-2025

J.SRINIVASA REDDY.,
Advocate
NARASARAOPET

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS AT :: NARASARAOPET DISPUTE. No. 94 /2023

Between:-

Kapil Chits (Kosta) Pvt. Ltd, Chilakaluripet Branch, Rep. By it's Assistant Division Manager, ...Disputant

And

Gurram Ramana **& Others** ….Opponents

Notice to Opponents 1 TO 4

1. Gurram Ramana, W/o. Ramaiah, Aged about 62 years, R/O. D.No: 5-14/2, Muncipal Quaters, Chilakaluripet, Guntur Dist. (Opponent-1)

2. Tangirala Bhulakshmi, W/o. Venkata Reddy, Aged about 33 Years, R/O. D.No; 5-16/2, Municipal Quaters, Chilakaluripet, Guntur Dist. (Opponent-2)

3. Shaik Mahaboob jani S/o. Baji, Aged about 27 years, R/O. D.No: Kapil Chits (Kosta) Pvt. Ltd. Chilakaluripet, Guntur Dist. (Opponent-3)

4. Kota Naga Raju, S/o. Moshe, Aged about 36 Years, R/O. D.No: Kapil Chits (Kosta) Pvt. Ltd. Chilakaluripet, Guntur Dist. (Opponent-4)

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Chit Registrar ordered notice to all of you and posted the case to 01-03-2025 for your appearance. So all of you are here by requested to appear before the office of Honourable Deputy Registrar of Chits Narasarao pet Palnadu District.On 01-03-2025 at 10-30 A.M. in person or through your Advocate, failing which the matter will be decided in your absence.

(By order of the Honourable Deputy Registrar)

Hearing Date:01-03-2025

J.SRINIVASA REDDY.,
Advocate
NARASARAOPET



సిపిఎం అభిమానికి ఘన నివాళి

ప్రజాశక్తి-అచ్చంపేట
ప్రజా పోరాటాల్లో పాల్గొన్న నాయకులు, రెంటపాళ్ల గ్రామానికి చెందిన ఏలూరి మంగళగిరి తమ్ముడు కుమారుడైన ఏలూరి సాంబశివరావు సోమవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన భౌతికకాయాన్ని సిఐటియు జిల్లా కార్యదర్శి జి.రవిబాబు, రైతుసంఘం నాయకులు ఆర్.వెంకటేశ్వర్లు కెవిపిఎస్ కార్యదర్శి కెకె రెడ్డి తదితరులు సందర్శించారు. పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మంగళవారం అంతిమయాత్రలో భాగంగా పాడెను మోశారు. ఆ కుటుంబానికి అండగా ఉంటామంటూ భరోసా కల్పించారు. క్రోసూరు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు హనుమంతరావు, ఏపూరి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మురుగునీటి సమస్య పరిష్కారానికి కలెక్టర్ హామీ

ప్రజాశక్తి- నకరికల్లు
మండల కేంద్రమైన నకరికల్లులోని రెండో వార్డులో పల్లె పండుగ నిధులతో కాలువల నిర్మాణానికి హామీ లభించింది. ఇక్కడ మురుగు నీరు బయటకు పోయే మార్గం లేక దుర్వాసనతో దోమలు విజృంభించి జ్వరాలు వ్యాపిస్తున్నా పంచాయతీ అధికారులు పట్టించుకోకపోవడంతో కొంతమంది గ్రామస్తులు పిడిఎం జిల్లా అధ్యక్షుడు షేక్ మస్తాన్‌వలి ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబుకు మంగళవారం అర్జీ అందజేశారు. ఈ సందర్భంగా మస్తాన్ వలి మాట్లాడుతూ.. మురుగు సమస్యపై పంచాయతీ అధికారులకు ఎన్నోసార్లు అర్జీల రూపంలో అందజేసినా స్పందించకపోవడంతో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. స్పందించిన కలెక్టర్.. వెంటనే సంబంధిత జిల్లా పంచాయతీ అధికారులను నకరికల్లు గ్రామం పంపించి, కాలువలను పరిశీలించి చర్యలు తీసుకుంటామని గ్రామస్తులకు హామీ ఇచ్చినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోటా నాయక్, షేక్ మస్తాన్ బీ, కొండేటి లక్ష్మి, అరుణ, రాగుల సుందర రావు తదితరులు పాల్గొన్నారు.



గుండ్లపల్లిలో విదేశీ ప్రతినిధి బృందం పరిశీలన

ప్రజాశక్తి- నకరికల్లు
గుండ్లపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో నిర్మిస్తున్న ఇండో - ఇజ్రాయిల్ అగ్రికల్చర్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ప్రాజెక్టు నిర్మాణ పనులను ఇజ్రాయిల్ దేశపు ప్రతినిధి యూరి రూబిన్ స్టన్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా యూరి రూబిన్స్ స్టన్ మాట్లాడుతూ ఇజ్రాయిల్ టెక్నాలజీ లో హైక్వాలిటీ పరంగా నిర్మించే పాలి హౌస్, షెడ్ నెట్ లు, పాలి టన్నెల్స్ కోసం స్థలం పరిశీలన చేసినట్లు తెలిపారు. ముందుగానే నిర్మాణంలో ఉన్న అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్, వాటర్ ఎనాలసిస్ లాబరేటరీ, ట్రైనర్స్ హాస్టల్, వాటర్ స్టోరేజ్ స్ట్రక్చర్, అంతర్గత రహదారులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ జాయింట్ డైరెక్టర్ దేవ మునిరెడ్డి, జిల్లా ఉద్యాన అధికారి సిహెచ్‌వి రమణ రెడ్డి, పంచాయతీరాజ్ సూపరిటెండెంట్ ఇంజినీర్ బ్రహ్మయ్య, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సుబ్బారాయుడు, పల్నాడు జిల్లా డ్రిప్ ఇరిగేషన్ పిడి ఆంజనేయులు, నవీన్ కుమార్, డిఇ శేఖర్ బాబు, తాహసిల్దార్ పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పోరాటమే.. కెఎస్ సిద్ధాంతం

● లక్ష్మణరావు జీవితం మొత్తం.. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, నిరుద్యోగ పక్షం ● ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రజా, ఉద్యోగ సంఘాల మద్దతంతా ఆయనకే..

ప్రజాశక్తి - రెంటచింతల
సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఇసుమంతైనా మచ్చలేని వ్యక్తిత్వం కేఎస్ లక్ష్మణరావు సొంతం. లక్ష్మణరావు జీవితం మొత్తం.. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, నిరుద్యోగ పక్షమే. ఆయనలాంటి బలమైన ప్రజాగొంతు శాసనమండలిలో బలంగా ఉండాలని ప్రజాసంఘాలు ఆకాంక్షిస్తున్నాయి. మరోమారు ఆయననే ఎమ్మెల్సీగా గెలిపించుకోవాలని ఆశ పడుతున్నాయి. కేఎస్ గెలుపును తమ భుజాలపై వేసుకున్నాయి. ఉద్యోగ, ఉపాధ్యాయుల మద్దతు కూడగడుతున్నాయి. ఈ నెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీడీఎఫ్ అభ్యర్థి కేఎస్ లక్ష్మణరావును గెలిపించాలని కోరుతూ మంగళవారం ప్రజాసంఘాల నాయకులు తిక్క నాగేశ్వరరావు, మహంకాళి ప్రకాశరావు ఆధ్వర్యంలో రెంటచింతల మండల కేంద్రంలో ఓటర్లను కలిసి అభ్యర్థించారు. మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాలని ఉపాధ్యాయులను కోరారు.

విభజన హామీలపై ప్రశ్నించే గొంతు..

ప్రజాశక్తి-చిలకలూరిపేట
పీడీఎఫ్ అభ్యర్థి కె.ఎస్.లక్ష్మణరావుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ పట్టణంలో మదర్ థెరిసా కాలనీ, జిడ్డు కాలనీ, కుమ్మరి కాలనీ, పసుమర్రు తదితర ప్రాంతాల్లో ప్రజా సంఘాల నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సిఐటియు మండల కార్యదర్శి పేరుబోయిన వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధిలో విభజన హామీలు అమలు కోసం శాసన మండలిలో గళాన్ని వినిపించిన ఏకైక వ్యక్తి లక్ష్మణరావు అన్నారు. రాష్ట్రంలో ఎక్కువగా నిరుద్యోగ సమస్య తాండవిస్తోందని, విభజన హామీలు అమలైతే కొంతలో కొంతైనా నిరుద్యోగ సమస్య తగ్గే అవకాశం ఉంటుందన్నారు.





లక్ష్మణరావుకు మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్న ప్రజాసంఘాల నాయకులు

నేడు సత్తెనపల్లికి కెఎస్ లక్ష్మణరావు రాక

ప్రజాశక్తి-సత్తెనపల్లి
కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం పీడీఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి కేఎస్ లక్ష్మణరావు బుధవారం సత్తెనపల్లి రానున్నారు. సత్తెనపల్లి పట్టణ పరిసర ప్రాంతాలలో పర్యటించనున్నారు. ఆయా ప్రాంతాల్లోని పట్టభద్రుల ఓటర్లను కలవనున్నారు. ఈ నెల 27న జరగబోవు ఎమ్మెల్సీ ఎన్నికకు సంబంధించి ప్రచారంలో పాల్గొంటారు.



సమ్మె కాలపు డిమాండ్లు నెరవేర్చాలి

ప్రజాశక్తి-పిడుగురాళ్ల
అంగన్‌వాడీ వర్కర్ల డిమాండ్లు తక్షణమే పరిష్కరించాలని రైతు సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి ఏపూరి గోపాలరావు కోరారు. అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు పిడుగురాళ్ల ప్రాజెక్టు కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమ్మె కాలపు డిమాండ్లు అమలు చేయాలన్నారు. మినీ సెంటర్లను మెయిన్ సెంటర్‌గా మార్చాలని, ఆయాలను ప్రాజెక్ట్ కార్యాలయాల్లో పని చేయించడాన్ని నిలుపుదల చేయాలని, ఐదేళ్లలోపు పిల్లలందరినీ అంగన్వాడీ సెంటర్‌కు పంపే విధంగా ఆదేశాలు ఇవ్వాలని, సామాజిక పింఛన్ల పంపిణీ నుంచి అంగన్వాడీలను మినహాయించాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు టి.శ్రీనివాసరావు, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు డి.శాంతమణి, షేక్ హజ్ర, శివరంజని, భవానీ, రాధిక, శైలజ, బాజీబి, బుజ్జి, రమణ, శైలజ, అరుణ తదితరులు పాల్గొన్నారు.

త్వరితగతిన పనుల పూర్తి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా
మహాశివరాత్రి పండుగను పురస్కరించుకుని నరసరావుపేట పురపాలక సంఘం పరిధిలో మంగళవారం ప్రత్యేకంగా జరుగుతున్న ఏర్పాట్లను మున్సిపల్ కమిషనర్ జస్వంతరావు పరిశీలించారు. కోటప్పకొండ రోడ్డు, వినుకొండ రోడ్డు, బస్టాండ్ ఏరియాలో డివైడర్‌లకు వేస్తున్న పెయింటింగ్స్, సెంట్రల్ లైటింగ్, పారిశుధ్య పనులను పర్యవేక్షించారు. పెయింటింగ్ పనులను, సెంట్రల్ లైటింగ్ పనులు త్వరితగతిన పూర్తిచేయాలని, రోడ్లు అన్ని పరిశుభ్రంగా ఉండేలా చేయాలని, రోడ్ల వెంబడి ఉన్న ఆక్రమణలను తొలగించాలని సంబంధిత మునిసిపల్ ఇంజనీర్, శానిటరీ ఇన్స్పెక్టర్స్, టౌన్ ప్లానింగ్ అధికారులను కమిషనర్ ఆదేశించారు.



పశుగణనపై పరిశీలన

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా



అనారోగ్యం బారిన పడిన పశువులకు సకాలంలో వైద్యం అందించాలని జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి కె.కాంతారావు సూచించారు. రొంపిచర్ల మండలంలోని అన్నవరం, రామిరెడ్డిపాలెం, బుచ్చిపాపన్నపాలెం, ఆరేపల్లి, గోగులపాడు, కొనకంచి వారిపాలెం గ్రామాలలో మంగళవారం ఆయన పర్యటించారు. ఆయా గ్రామాలలో పశుగణనను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పశుగణన పరిశీలన ద్వారా గ్రామాలలో ఉన్న ఆవులు, గేదెలు, పెంపుడు జంతువుల సంఖ్య, వీధి ఆవుల సంఖ్య గుర్తించి, విచారణ జరిపి, వాటి ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి వైద్య సేవలు అందించడానికి వీలు పడుతుందని తెలిపారు. దీని ద్వారా ప్రభుత్వ పథకాలు సమర్ధవంతంగా అమలు చేయడంలో, రైతులకు చెందిన పశువులకు మెరుగైన వెటర్నరీ సేవలు అందించటంలో కీలకపాత్ర వహించడం వీలవుతుందని చెప్పారు. కార్యక్రమంలో పశువైద్య అధికారులు, గోపాలమిత్రలు పాల్గొన్నారు.



'ఎన్నికను రద్దు చేయాలనడం హాస్యాస్పదం'

ప్రజాశక్తి-పిడుగురాళ్ల
పేద ప్రజలకు అండగా నిలిచేది కూటమి ప్రభుత్వమని గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో కూటమి నాయకుల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 21 మంది లబ్ధిదారులకు రూ.21 లక్షల మేర అందజేసినట్లు తెలిపారు. వైస్ ఛైర్మన్ ఎన్నిక రద్దు చేయాలని వైసిపి ఎన్నికల కమిషన్‌ను కోరడం హాస్యస్పదంగా ఉందని ఎమ్మెల్యే యరపతినేని విమర్శించారు. గతంలో మున్సిపల్ ఎన్నికల సమయంలో టిడిపి నుంచి ఒక్క నామినేషన్ కూడా వేయనీయకుండా చేశారని.. అప్పుడు ప్రజాస్వామ్యం గుర్తుకు రాలేదా? అని ప్రశ్నించారు.

కారంపూడిలో మంత్రి గొట్టిపాటి పర్యటన

ప్రజాశక్తి-కారంపూడి
కారంపూడి పట్టణంలో జిల్లా ఇన్చార్జి, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి మంగళవారం పర్యటించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఉపాధ్యాయులు, పట్టభద్రులను కలిసి ఆలపాటిని గెలిపించాలని కోరారు.

పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి లక్ష్మణరావు విజయాన్ని కాంక్షిస్తూ ప్రచారం



పాత మంగళగిరిలో ప్రజాసంఘాల ప్రచారం

ప్రజాశక్తి - మంగళగిరి
కృష్ణ గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం నుండి పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కేఎస్ లక్ష్మణరావు విజయాన్ని కాంక్షిస్తూ మంగళవారం మంగళగిరిలోని పాత మంగళగిరిలో పట్టభద్రులను కలిసి ఓట్లను అడుగుతున్నారు. అన్ని వర్గాల ప్రజల సమస్యలను శాసన మండలిలో ప్రస్తావించే లక్ష్మణరావుకు మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు వై.కమలాకర్, ఎం.చలపతిరావు, ఎస్ కోటేశ్వరరావు, గోలి దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.



మంగళగిరిలో ప్రచారం చేస్తున్న ప్రజాసంఘాల నాయకులు

కృష్ణ గుంటూరు ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ నుండి పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కేఎస్ లక్ష్మణరావు విజయాన్ని కాంక్షిస్తూ మంగళవారం మంగళగిరి పట్టణంలోని బ్యాంకు కార్యాలయంలో ప్రజా సంఘాల నాయకులు ఓటర్లను కలిసి ఓట్లను అభ్యర్ధించారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి నిరంతరం శాసనమండలిలో మాట్లాడే వారికి ఓటు వేయాలనికోరారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు జెవి రాఘవులు, వివి జవహర్లాల్, ఎస్ ఎస్ చంగయ్య, కే బుజ్జి బాబు, కే రాజమోహన్ పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న ప్రజాసంఘాల నాయకులు

ప్రజాశక్తి-తాడేపల్లి
లక్ష్మణరావు కోసం గెలుపే లక్ష్యంగా పని చేయాలని ప్రజా సంఘాల నాయకులు ఈమని రామారావు, వల్లభాపురం వెంకటేశ్వరరావు కోరారు. మంగళవారం రాజధాని ముఖద్వారం ఉండవల్లిలో సచివాలయం-1, సచివాలయం-2లో ప్రచారం నిర్వ హించారు. ఉద్యోగ వర్గాల నుండి సానుకూల స్పందన వ్యక్తమైంది. 14 సంవత్సరాలుగా సమస్యల పరిష్కారానికి కృషి చేసిన వ్యక్తి లక్ష్మణ్ రావు అని చెప్పారు. కార్యక్రమంలో పలకలూరి గాంధీ, కాపవరపు రామకృష్ణ పాల్గొన్నారు.



ప్రచారంలో నాయకులు

ప్రజాశక్తి-తాడేపల్లి
ఉద్యోగులు, కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు సమస్యలపై నీటి నిజాయితీగా పనిచేసిన పిడిఎఫ్ అభ్యర్థి కేసు లక్ష్మణరావును మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని సిఐటియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు కోరారు. మంగళవారం కేస్ విజయాన్ని కాంక్షిస్తూ సిమెంట్ ఫ్యాక్టరీ ఉద్యోగుల కుటుంబంలో ప్రచారం నిర్వహించారు. అయ్యా ప్రాంతం లో లక్ష్మణ్ రావు అభ్యర్థిత్వం పట్ల సానుకూల స్పందన వ్యక్తం అయింది. కార్యక్రమంలో వేముల దుర్గారావు, కె. స్టీవెన్ పాల్గొన్నారు.

తాడేపల్లి మహానాడులో

తాడేపల్లి మహానాడులో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పిడిఎఫ్ అభ్యర్థి కే ఎస్ లక్ష్మణ్ రావు విజయాన్ని కాంక్షిస్తూ ప్రజా సంఘాల నాయకులు మంగళవారం ప్రచారం నిర్వ హించారు. సానుకూల స్పందన వ్యక్తమైనట్లు తెలిపారు.



ఎన్నికల ప్రచారంలో ప్రజా సంఘాల నాయకులు

కార్యక్రమంలో కొట్టే కరుణాకర్ రావు, ఆకురాతి జగన్, లింగిశెట్టి సత్యం, బొబ్బిలి రామారావు కె ప్రభాకర్ రావు, పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్
అన్ని వర్గాల ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రజల పక్షాన నిలబడి పోరాడి పని చేసే కె ఎస్ లక్ష్మణరావు గెలిపించాలని, సిఐటియు తాడేపల్లి మండల నాయకులు దొంతి రెడ్డి వెంకటరెడ్డి అన్నారు. మంగళ వారం ఎం.టి.ఎం.సి పరిధిలోని వడ్డేశ్వరం గ్రామంలో ప్రజా సంఘాల నాయకులతో కలిసి, కె ఎస్ లక్ష్మణరావు విజయాన్ని కాంక్షిస్తూ, కరపత్రాలు పంపిణీ చేస్తూ, ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు, ఉద్యోగులు, పెన్షనర్లు, అంగన్వాడి, అవుట్సోర్సింగ్, మున్సిపల్ కార్మికుల సమస్యలపైనే



ఇంటింటి ప్రచారంలో ప్రజాసంఘాల నాయకులు

కాకుండా రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పైన శాసనమండలిలో ప్రజా గొంతుకై పోరాడారని ఆయన అన్నారు. నీతి నిజాయితీకి మారుపేరుగా నిలిచిన కె ఎస్ లక్ష్మణరావును గెలిపించుకోవడం మనందరి బాధ్యత అని ఆయన తెలిపారు. కౌలు రైతు సంఘం తాడేపల్లి మండల కార్యదర్శి పల్లె కష్ణ మాట్లాడుతూ ఫిబ్రవరి 27వ తేదీన జరుగు కష్ణ గుంటూరు ఉమ్మడి జిల్లాల పిడిఎఫ్ ఎమ్మెల్సీ లక్ష్మణరావుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కృష్ణ కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు నాగపోగు విజయరాజు, సిఐటియు నాయకులు ఎస్కే గన్, ఆరుమళ్ళ నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మణరావును గెలిపించాలని ప్రచారం

ప్రజాశక్తి - పెదనందిపాడు: ఫిబ్రవరి 27న జరగనున్న ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎన్నికలలో పోటీ చేస్తున్న, అన్ని ప్రజా సంఘాలు బలపరిచిన పిడిఎఫ్ అభ్యర్థి కె ఎస్ లక్ష్మణరావు ను గెలిపించాలని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మంగళ వారం పాలపర్రు, వరగాని, అన్నపర్రు, జి జి పాలెం లలో ప్రచారం నిర్వహించారు. గ్రామాలలో పట్టభద్రులను కలిసి ఓట్లు అభ్యర్థించారు. లక్ష్మణరావు కు ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు దొప్పలపూడి రమేష్ బాబు, జంపని రామారావు, కొత్త వెంకట శివరావు, కొమ్మినేని శ్రీనివాసరావు పాల్గొన్నారు.



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మధుమూర్తి, తదితరులు

ప్రజాశక్తి - దుగ్గిరాల : ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న లక్ష్మణరావు గెలిపించాలని ప్రజాసంఘాల కార్యకర్తలు మండలంలో విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. మంగళవారం మండలం లోని పెనుమూలి గ్రామంలో పట్టభద్రులను కలిసి ఓటును అర్థించారు. శాసనమండలిలో అన్ని వర్గాల కార్మికుల ఉద్యోగుల సమస్యలపై గొంతు విప్పే లక్ష్మణ రావుకు మొదటి ప్రాధాన్యతను ఇచ్చి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జెట్టి బాలరాజు వై బ్రహ్మేశ్వరరావు బి అమ్మిరెడ్డి పాల్గొన్నారు.

పట్టభద్రుల ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోవాలి : జెసి

ప్రజాశక్తి - మంగళగిరి
కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎన్నికలు సందర్భంగా ఓటర్లకు అవగాహన కార్యక్రమములో భాగంగా మంగళవారం మంగళగిరి పట్టణంలోని గాలిగోపురం నుంచి మిద్దె సెంటర్ వరకు ఓటర్ల అవగాహన ర్యాలీ స్వీప్ ఆధ్వర్యంలో జరిగింది. జిల్లా జాయింట్ కలెక్టర్ ఎ. భార్గవ్ తేజ ర్యాలీని ప్రారంభించి మాట్లాడుతూ అర్హులైన ప్రతి పౌరుడు ఓటు హక్కును సద్వినియోగపరుచుకుని దేశాభివృద్ధిలో పాలు పంచుకోవాలని కోరారు. ఓటు ద్వారా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవచ్చని తెలిపారు. ఆదర్శమైన ప్రజాస్వామ్య వ్యవస్థను తీర్చిదిద్దడం ప్రతి ఓటరు చేతిలోనే ఉందని ఆయన అన్నారు. అనంతరం గాలి గోపురం వద్ద నగరపాలక సంస్థ కార్యాలయ సిబ్బంది, సచివాలయ సిబ్బందిచే "ఓటర్ల ప్రతిజ్ఞ"ను నిర్వహించారు. ఈనెల 27న జరగనున్న కృష్ణా పట్టభద్రుల ఎన్నికలలో ప్రతి ఒక్కరు తప్పని సరిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని



ప్రతిజ్ఞ చేయిస్తున్న జాయింట్ కలెక్టర్ జెసి భార్గవ్ తేజ

ఆయన కోరారు.కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమిషనర్ అలీం బాషా జిల్లా ఉపాధి కల్పన అధికారి దుర్గాబాయి, జిల్లా నైపుణ్యాభి వద్ధి సంస్థ అధికారి సంజీవరావు, మంగళగిరి నియోజకవర్గ ఓటర్ల నమోదు అధికారి ఎ.లక్ష్మికుమారి, డిప్యూటీ కమిష నర్ బి.శ్రీకాంత్, తహశీల్దార్ దినేష్ రాఘవేంద్ర, ఎంపిడిఓ టి.సుగుణమ్మ, దుగ్గిరాల తహశీల్దార్ సునీతా, ఎంపిడిఓ ఎ.శ్రీనివాసరావు, నగర పాలక సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

ఆటో యూనియన్ నాయకులు వేముల శ్రీను మృతి

ప్రజాశక్తి-గుంటూరు : గుంటూరు నగర ఆటోడ్రైవర్స్ యూనియన్(సిఐటియు) నాయకుడు వేముల శ్రీను అనారోగ్యంతో మంగళవారం మృతి చెందాడు.ఆయన భౌతిక కాయాన్ని స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య నగర్ లోని ఆయన నివాసంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్య దర్శి వై నేతాజీ, ఇతర నాయకులు సందర్శించి, పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా నేతాజీ మాట్లాడుతూ వేముల శ్రీను సిఐటియు ఆధ్వర్యంలో గుంటూరు నగరంలో ఆటో యూనియన్ బలోపేతానికి కృషి చేశారని అన్నారు. హిందూ కాలేజ్ ఆటోస్టాండ్‌ను కాపాడుకోవడంలో ప్రముఖ పాత్ర వహించారని అన్నారు. ఆయన మృతి ఆటో సంఘానికి తీరని లోటని అన్నారు. కుటుంబ



నివాళి అర్పిస్తున్న సిఐటియు నాయకులు నేతాజీ


సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళి అర్పించిన వారిలో సిఐటియు జిల్లా కార్యదర్శి బి.లక్ష్మణరావు, నగర ఉపాధ్యక్షుడు కె.నళినీకాంత్, నగరతూర్పు, పశ్చిమ కార్యదర్శులు కె.శ్రీనివాసరావు, బి ముత్యాలరావు, షేక్ ఖాశిం షహీద్, ఆదినికల్సన్, గుంటూరు నగర ఆటో డ్రైవర్స్ యూనియన్ నగర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు షేక్ మస్తాన్‌వలి, గండికోట శంకరరావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ బి. శేషన్న

ఎమ్మెల్సీ ఎన్నికలపై అవగాహన సదస్సు

ప్రజాశక్తి - తెనాలి
ఈనెల 27న జరగనున్న కృష్ణ గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికలపై అవగాహన సదస్సును మంగళవారం స్థానిక కొత్తపేటలోని పెన్షనర్స్ అసోసియేషన్ హాల్లో నిర్వహించారు. పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మాచిరాజు రామకృష్ణమూర్తి అధ్యక్షతన జరిగిన సదస్సులో మున్సిపల్ కమిషనర్ బి.శేషన్న, తహశీల్దార్ కేవీ గోపాలకృష్ణ పాల్గొని మాట్లాడుతూ ఎన్నికలకు సంబంధించి పగడ్బందీగా ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛాయుతమైన వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. సాధారణ ఎన్నికలకు భిన్నంగా జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటింగ్ విధానాన్ని వివరించారు. కార్యక్రమంలో రిటైర్డ్ ప్రిన్సిపల్ సోమయ్యశాస్త్రి, సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మొవ్వా సత్యనారాయణ, బి. హృదయ రాజు పాల్గొన్నారు.



తొలగించిన ఫైబ్రాయిడ్



డాక్టర్ ఉదయభాస్కర్ చందు

దివి హాస్పిటల్లో అరుదైన శస్త్రచికిత్స

అధునాతన పద్ధతిలో ఫైబ్రాయిడ్ తొలగించిన డాక్టర్ ఉదయభాస్కర్ చందు

ప్రజాశక్తి - తెనాలి
శస్త్ర చికిత్సల విషయములో వైద్యులు అనుసరిస్తున్న విధానాలు ప్రజల ఆదరణను చూరగొంటున్నాయి. దీనికి తాజా ఉదాహరణ పట్టణంలోని ప్రకాశం రోడ్డులో దివి హాస్పిటల్‌లో జరిగిన గర్భాశయ ఫైబ్రాయిడ్ తొలగింపు ఆపరేషన్‌ను పేర్కొనవచ్చు. ప్రముఖ శస్త్రచికిత్స నిపు ణులు, దివి హాస్పిటల్ అధినేత డాక్టర్ ఉదయభాస్కర్ చందు విజయవంతంగా శస్త్ర చికిత్స పూర్తి చేసిన అనంతరం వెల్ల డించిన వివరాలిలా ఉన్నాయి.

తెనాలి పరిసర ప్రాంతానికి చెందిన ఓ మహిళ గర్భాశయంలో ఏర్పడిన ఫైబ్రాయిడ్ సమస్యపై ప్రకాశం రోడ్ లోని దివి హాస్పిటల్లో చేరింది. ఆమెకు పూర్తిస్థాయిలో అన్ని వైద్య పరీక్షలు చేశారు. ప్రముఖ శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ ఉదయభాస్కర్ చందు మరోసారి మహిళ ఎదు ర్కొంటున్న సమస్యపై పూర్తిగా అధ్యయనం చేశారు. మహిళ గర్భాశయంలో అతిపెద్ద ఫైబ్రాయిడ్ ఉన్నట్లు గుర్తించారు. విషయాన్ని రోగి బంధువులకు వివరించారు. వారి సమ్మతి తో వైద్యశాలలో ఉన్న అత్యాధునిక పరికరాల ద్వారా తన వైద్య బృందంతో కలిసి కొన్ని గంటలు శ్రమించి శస్త్ర చికిత్స ను విజయవంతంగా పూర్తి చేశారు. మహిళ కడుపులో నుంచి దాదాపు 7.2 కిలోల గర్భాశయ ఫైబ్రాయిడ్‌ను తొల గించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళ లకు గర్భాశయంలో వివిధ రకాల సమస్యలు ఏర్పడుతుం టాయని, అయితే ఇలాంటి పరిణామాలు అరుదైనవని చెప్పారు. గర్భాశయంలో ఏర్పడే ఫైబ్రాయిడ్స్ అత్యంత ప్రమాదకరమని, వీటిని తొలగించేందుకు చేసే శస్త్ర చికిత్సను 'హిస్టరెక్టమి' అని చెప్పారు. శస్త్ర చికిత్స అనంతరం మహిళ పూర్తిగా కోలుకుంటున్నారని ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేవని తెలిపారు. తెనాలి పరిసర ప్రాంత ప్రజలు వైద్యశాల సేవలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన కోరారు. ఈ సందర్భంగా పలువురు ఆయనను ప్రత్యేకంగా అభినందించారు.

కష్టపడి చదివితే ఉన్నత స్థానాలకు..

విద్యార్థులతో కలసి భోజనం చేసిన కలెక్టర్

ప్రజాశక్తి- మాచర్ల
విద్యార్థులు కష్టపడి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు సూచించారు. మంగళవారం పట్టణంలోని ఎస్టీ హాస్టల్‌ను సందర్శించిన ఆయన.. విద్యార్థులతో కలసి భోజనం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనేక మంది ఉన్నత స్థానాల్లో ఉన్నవారు ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, హాస్టళ్లలలో ఉండి చదువుకున్న వారేనన్నారు. లక్ష్యాన్ని ఏర్పరుచుకొని అంకితభావంతో కృషి చేస్తే విజయం సాధిస్తారని తెలిపారు. కలెక్టర్ వెంట ఆర్డీవో మురళి, తహసీల్దార్ కిరణ్‌బాబు, మున్సిపల్ కమిషనర్ వేణుబాబు, ఎంపీడీవో ఫణికుమార్ ఉన్నారు.

జడ్పీ పాఠశాలను సందర్శించిన కలెక్టర్



విద్యార్థులతో కలసి భోజనం చేస్తున్న కలెక్టర్ అరుణ్‌బాబు

దుర్గి : మండల కేంద్రమైన దుర్గిలోని జెడ్‌పి పాఠశాలను కలెక్టర్ అరుణ్ బాబు మంగళవారం తనిఖీ చేశారు. పదో తరగతి విద్యార్థుల తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థుల విద్యా విధానాన్ని.. పరీక్షలకు ఏ విధంగా సన్నద్ధమవుతున్నదీ పరిశీలించారు. ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. నూరు శాతం ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు, విద్యార్థులు కృషి చేయాలన్నారు. అనంతరం మండలంలో జరుగుతున్న రీ సర్వే పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇప్పటివరకు ఎంత మంది రైతులకు సంబంధించిన ఎన్ని ఎకరాలను సర్వే చేశారు? అనే విషయాలను సర్వే సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.



పిల్లల విద్యా సామర్థ్యాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

చోరీ కేసుల్లో నిందితుల అరెస్ట్

54 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ.2 లక్షల నగదు స్వాధీనం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా
నరసరావుపేట, రొంపిచర్ల, పెదకూరపాడు, ముప్పాళ్ల మండలాల్లోని పలు గ్రామాలలో దొంగతనాలకు పాల్పడిన యడ్లపాడు మండలం చెంఘీజ్ ఖాన్ పేటకు చెందిన పోతురాజు బాలకృష్ణ, యద్దల నరేంద్ర సాయిలను నరసరావుపేట రూరల్ పోలీసులు మంగళవారం అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా రూరల్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిఐ పి.రామకష్ణ నిందితులు వివరాలను వెల్లడించారు. చెడు వ్యసనాలకు బానిసైన ఇరువురు యువకులు ఒంటరిగా ఉన్న మహిళలు, వృద్ధులను లక్ష్యంగా చేసుకొని వారి మెడలోని బంగారు ఆభరణాలను దొంగిలిస్తూ విలాసవంతమైన జీవితాన్ని అనుభవిస్తున్నారన్నారు. నరసరావుపేట మండలంలోని కాకాని గ్రామానికి చెందిన దేవిశెట్టి శ్రీ లక్ష్మమ్మ ఫిర్యాదు మేరకు ఎస్.పి కె.శ్రీనివాసరావు, డి.ఎస్.పి నాగేశ్వరరావు ఆదేశాలతో రూరల్ సిఐ పి.రామకృష్ణ ఆధ్వర్యంలో రంగంలోకి దిగిన ఎస్.ఐ లు సి.హెచ్ కిషోర్, డి.అశోక్‌లు తమకు అందిన సమాచారం మేరకు మంగళవారం నరసరావుపేట పట్టణ సమీపంలో ఎస్ఆర్.కె.టి కాలనీ ఇరువురి నిందితులను అదుపులోకి తీసుకొని తమదైన శైలిలో విచారించగా నేరాలను అంగీకరించినట్లు తెలిపారు. నిందితుల నుంచి 54 గ్రాముల బంగారం ఆభరణాలు.. రూ.2 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన ఎస్సై కిషోర్, డి.అశోక్, సిబ్బంది రోశయ్య, వెంకటప్పా రెడ్డి, గోవిందరాజులను పల్నాడు జిల్లా ఎస్.పి కె.శ్రీనివాసరావు, డి.ఎస్.పి కె.నాగేశ్వరరావు, రూరల్ సిఐ పి.రామకృష్ణ ప్రత్యేకంగా అభినందించినట్లు తెలిపారు.



రెండిళ్లలో చోరీ

ప్రజాశక్తి- రెంటచింతల
మేజర్ పంచాయతీ రెంటచింతల పరిధిలో ఇద్దరు వ్యాపారుల ఇళ్లలో మంగళవారం వేకువజామున చోరీ జరిగింది. కన్యకా పరమేశ్వరి ఆలయం సమీపంలో నివాసం ఉంటున్న తాళ్లూరి సాంబశివరావు, చర్చి సమీపంలో నివసిస్తున్న ఆదూరి ఇన్నారెడ్డి ఇళ్లలో గుర్తు తెలియని వ్యక్తులు చొరబడ్డారు గ్యాస్ కట్టర్ ఉపయోగించి గ్రిల్స్ తాళాలు కోసి ప్రవేశించారు. తాళ్లూరు సాంబశివరావు, కోటేశ్వరి దంపతులు ఈనెల 14న హైదరాబాద్ వెళ్లారు. మంగళవారం ఇంటికి రాగా గ్రిల్స్ వేసిన తాళాలు పగలగొట్టి ఉండటాన్ని గుర్తించారు. లోపల బీరువా తెరిచి ఉంది. ఒక లక్ష నగదును అపహరించక పోయినట్లు గుర్తించి, పోలీసులకు సమాచారం అందించారు. మరో ఘటనలో ఆదూరి ఇన్నారెడ్డి, రజనీ దంపతులు పుణ్యక్షేత్రమైన వేలంగని మాత దర్శనానికి ఈ నెల 14 వెళ్లి మంగళవారం తిరిగి వచ్చారు. ఆ ఇంట్లోనూ చోరీ జరిగింది. బీరువాలో ఉన్న 75 గ్రాముల బంగారపు ఆభరణాలు, రూ.50 వేల నగదును దొంగలు దోచుకెళ్లారు. సంఘటన స్థలాన్ని ఎస్ఐ సిహెచ్ నాగార్జున పరిశీలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

అంగన్‌వాడీ కేంద్రంలో ఆధార్ శిబిరం

ప్రజాశక్తి - యడ్లపాడు
యడ్లపాడు గ్రామ పంచాయతీ బొడ్రాయి దగ్గర ఉన్న అంగన్వాడీ సెంటర్‌లో ఆధార్ క్యాంప్ ఏర్పాటు చేశారు. మంగళవారం నుంచి 21వ తేదీ వరకు ఆధార్ క్యాంప్ నిర్వహించనున్నారు. 0-5 సంవత్సరాల పిల్లలకు ఆధార్ నమోదు, అప్డేట్ చేయనున్నారు.

అంగన్వాడీలకు జ్ఞాన జ్యోతి శిక్షణ ప్రారంభం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా
మండల కేంద్రం రొంపిచర్ల, వి.రెడ్డిపాలెం జిల్లా పరిషత్ పాఠశాలల్లో మంగళవారం నుంచి ఆరు రోజులపాటు అంగన్‌వాడీ టీచర్లకు జ్ఞానజ్యోతి శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. శిక్షణా తరగతుల్లో మొదటి రోజు ఎంఇఒ డి.బ్రహ్మేశ్వరరావు మాట్లాడుతూ.. అంగన్‌వాడీ టీచర్లు వారి వృత్తిలో రాణించేందుకు ప్రభుత్వం జ్ఞానజ్యోతి కార్యక్రమం ద్వారా శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పీపీటీలు, డి.ఆర్.పి ల ద్వారా శిక్షణ ఇస్తున్నామన్నారు. ఇక్కడ నేర్చుకున్న అంశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. డి.ఆర్.పి.లుగా టి.వెంకటేశ్వర్లు, వై.రామయ్య వ్యవహరించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు డి.దేవిబాయి, కె.శశిదేవి తదితరులు పాల్గొన్నారు.

బాల్య దశ సంరక్షణ, అభివృద్ధి అంశాలపై శిక్షణ

ప్రజాశక్తి-ఈపూరు
బాల్య ఆరంభ దశలో ఫౌండేషన్ సక్రమంగా ఉంటే ప్రాథమిక విద్యాభివృద్ధి జరుగుతుందని అప్పుడే ప్రీ స్కూల్ నమోదు పెరుగుతుందని ఎంఈఓ రామ తులసి అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఈపూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడి కార్యకర్తలకు జ్ఞాన జ్యోతి 120 రోజుల సర్టిఫికెట్ కోర్సులో భాగంగా మూడు రోజులపాటు నిర్వహిస్తున్న శిక్షణలో రామ తులసి అంగన్వాడి కార్యకర్తలకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం శిక్షకులు కోమలి, ఖాసిం సైదులు బాల్య దశలో వారి మెదడును ప్రభావితం చేసే అంశాలు, నూతన విద్యా విధానం, ఫౌండేషన్ స్థాయిలో విద్యాభ్యాసన గురించి వివరించారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను సక్రమంగా కేంద్రాల్లో వినియోగించాలని సూచించారు. ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఎ వీరాంజనేయులు, డిఆర్పిలు అంగన్వాడి సూపర్వైజర్ కె చిన్నమ్మాయి, కె రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

అక్రమ మైనింగ్‌పై విజిలెన్స్ దాడులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా
పల్నాడు జిల్లా నరసరావుపేట మండలం కొండకావూరు గ్రామ రెవెన్యూ పరిధిలోని అక్రమంగా మైనింగ్‌ను మంగళవారం విజిలెన్సు అధికారులు నిరోధించారు. అక్రమ మైనింగ్‌పై పెద్ద ఎత్తున ఫిర్యాదులు రావడంతో జిల్లా విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి సూర్య శ్రావణ్ కుమార్ ఆదేశాల మేరకు పల్నాడు జిల్లా మైనింగ్ అధికారులు, స్థానిక రెవెన్యూ అధికారులతో కలిసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అక్కడ అక్రమ మైనింగ్ కోసం వినియోగిస్తున్న ఒక జెసిబి, రెండు టిప్పర్లను (లారీలు) స్వాధీనం చేసుకున్నారు. చట్టపరమైన చర్యల తీసుకోవాలని జిల్లా అధికారులకు అప్పగించినట్లు విజిలెన్సు అధికారులు తెలిపారు.





ఘనంగా డాక్టర్ కడియాల పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా
రాష్ట్ర డాక్టర్ సెల్ ఉపాధ్యక్షులు, టిడిపి సీనియర్ నాయకులు కడియాల వెంకటేశ్వరరావు జన్మదిన వేడుకలు మంగళవారం టిడిపి జిల్లా కార్యాలయంలో అభిమానుల సమక్షంలో ఘనంగా జరిగాయి. యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్, టిడిపి రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి గొట్టిపాటి జనార్దన్ బాబు, తెలుగు యువత అధికార ప్రతినిధి షేక్ రఫీ, చంద్రశేఖరరావు, టిఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షుడు ఏనుగంటి భార్గవ్ సాయి, నరసరావుపేట బీసీ సెల్ అధ్యక్షుడు తిరుమల కొండ నరసింహరావు, జిపి కుమార్, నరసరావుపేట నియోజకవర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



కృష్ణా నదిని ఈదిన సత్తెనపల్లి వాసులు

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్
విజయవాడ దుర్గ ఘాట్ వద్ద కృష్ణా నదిలో ఆక్వా డెవిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఒకటిన్నర కిలోమీటరు ఈత పోటీల్లో సత్తెనపల్లి పట్టణానికి చెందిన 28 వార్డు కౌన్సిలర్ ఘనీ, నిమ్మగడ్డ హనుమంతరావు, కాకుమాను జొజి, పెరుమళ్ల శ్రీనివాస్, చంద్రపాటి శ్రీనివాస్. పోతుగంటి నరసింహారావు, కాకర్ల రమేష్, ఆదిరెడ్డి సాంబశివరావు, రాజేష్ నాయక్, బుజ్జి పాల్గొన్నారు. 68 సంవత్సరాల వయసులో కూడా పోతుగంటి నరసింహారావు నదిని సునాయాసంగా ఈదారు. ఈత పోటీల్లో పాల్గొన్న పలువురిని ఘనంగా సన్మానించారు.



సాగర్ టూరిజాన్ని అభివృద్ధి చేయాలి

ప్రజాశక్తి - విజయపురిసౌత్
నాగార్జున సాగర్ పరిధిలోని పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయాలని ఏపీ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీని రాష్ట్ర టీడీపీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు ఎం.దారునాయక్ కోరారు. మంగళవారం విజయవాడలోని ఏపీ టూరిజం కార్యాలయంలో టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీని దారు నాయక్ కలిసి సాగర్ పర్యాటక ప్రాంతంలో సమస్యలను వివరించారు. సాగర్ పరిధిలోని లాంచీ స్టేషన్, ఎత్తిపోతలు, అనుపు ప్రాంతాల్లో సందర్శకులకు మెరుగైన సౌకర్యాలను కల్పించాలని కోరారు. ఏపీలోకి పర్యాటకులు రాకుండా తెలంగాణ టూరిజం ఉద్యోగులు అడ్డుకుంటున్నారని చైర్మన్ దృష్టికి తీసుకువెళ్లారు. నాగార్జున సాగర్ పర్యాటక కేంద్రాన్ని సందర్శించి సమస్యలు పరిష్కరిస్తానని చైర్మన్ బాలాజీ తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేత ముక్కా మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి 7
గుంటూరు
బుధవారం 19 ఫిబ్రవరి 2025

వడ్డమానులో రీసర్వేను పరిశీలించిన జాయింట్ కలెక్టర్


రీసర్వే పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్

ప్రజాశక్తి - తుళ్లూరు

రీసర్వే పైలెట్ ప్రాజెక్ట్ క్రింద మండలంలోని వడ్డమాను గ్రామంలో జరుగుతున్న రీసర్వే ప్రక్రియను జిల్లా సంయుక్త కలెక్టర్ ఎ భార్గవ్‌తేజ మంగళవారం పరిశీలించారు. అనంతరం రీసర్వే బ్లాక్ బౌండరీ సరిహద్దును పరిశీలించి గ్రౌండ్ ట్రుతింగ్ కార్యక్రమంకు హాజరైన రైతులతో మాట్లాడారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఓఆర్ఐ షీట్లను పరిశీలించారు. గ్రామ సర్వేయర్లకు,గ్రామ రెవెన్యూ అధికారులకు రీసర్వే మీద తగు సూచనలు చేశారు. సర్వే ప్రక్రియ త్వరితగతిన పూర్తయ్యే ట్లుగా ప్రణాళిక బద్ధంగా పని చేయాలని ఆదే శించారు. కార్యక్రమంలో తహశీల్దారు సుజాత, సర్వే సహాయ సంచాలకులు (ఎడి) పాల్గొన్నారు.

రాయలసీమ యూనివర్సిటీ వీసీగా మంగళగిరి వాసి

ప్రజాశక్తి - మంగళగిరి


వెంకట బసవరావు

మంగళగిరికి చెందిన ఉడతా వెంకట బసవరావును కర్నూల్ రాయలసీమ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌గా నియమిస్తూ మంగళ వారం గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ ఆదే శాలు జారీ చేశారు. ఆయ న మూడేళ్ల పాటు పదవీలో కొన సాగుతారు. బసవరావు గతంలో ఉస్మానియా యూనివర్సిటీలో సీనియర్ ప్రొఫెసర్‌గా పని చేశారు. బసవరావు నియామకం పట్ల అఖిల భారత పద్మ శాలి సంఘం జాతీయ కార్యదర్శి గుత్తికొండ ధనంజయ రావు హర్షం వ్యక్తం చేశారు.

వివిధ గ్రామాల్లో ఆధార్ క్యాంపులు

ప్రజాశక్తి - ఫిరంగిపురం

స్థానిక మండలంలోని ఈ క్రింది తెలిపిన గ్రామాలలో చిన్నపిల్లలకు నూతనంగా ఆధార్ కార్డు, కాలేజీ పిల్లలకు బయోమెట్రిక్ కరెక్షన్స్ సంబంధించి ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు స్థానిక ఎంపీడీవో సిహెచ్ వెంకటేశ్వరరావు తెలిపారు తక్కెళ్ళపాడు గ్రామంలో ఈనెల 18 19వ తారీకు పొనుగుపాడు 20 వేములూరిపాడు 21 బేతపూడి 24 మేరికపూడి 25 అల్లావారి పాలెం 27 నుదురుపాడు 28 వ తారీకులలో నిర్వహిస్తున్నట్టు స్థానిక ఎంపీడీవో తెలిపారు.

ఉత్తమ రచయితగా ఆళ్ల

ప్రజాశక్తి - తెనాలి



ఎలైట్ రైటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సాహిత్య పోటీలో పట్టణానికి చెందిన కవి, రచయిత ఆళ్ల నాగేశ్వరరావు 'మాతృ భాష మాధుర్యం' శీర్షికన రాసిన కవిత ఉత్తమ రచనగా ఎంపికైనట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు సంస్థ నిర్వాహకులు డాక్టర్ సిహెచ్ కిరణ్‌కుమార్ ఆళ్లను అభినందించారు. ప్రతిభాంతులైన తెలుగు కవులు, రచయితలను ప్రోత్సహించానే ఉద్దేశంతో 300 పైచిలుకు కవులు, రచయితలతో సాహితీ పోటీలు నిర్వ హిస్తున్నట్లు కిరణ్‌కుమార్ చెప్పారని ఆళ్ల వెల్లడించారు. ఈ సందర్భంగా పలువురు సాహితి ప్రియులు ఆళ్ల నాగేశ్వరరావును అభినందిరారు.

ప్రతి 30 ఓటర్లకూ ఒక పరిశీలకులు

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

ప్రతి 30ఎంఎల్‌సి ఓట్లకు గాను ఒక పరిశీలకులు పార్టీ నియమించిందని ప్రత్తిపాడు నియోజక వర్గ ఎమ్మెల్యే బి రామాంజనేయులు అన్నారు.మంగళ వారం ప్రత్తిపాడు తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో కృష్ణ గుంటూరు పట్ట భద్రుల కూటమి అభ్యర్థిని గెలిపించాలని గింజూపల్లి వెంకటేశ్వరరావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న కర్నూలు జిల్లా పార్టీ అధ్యక్షులు సోమిసెట్టి వెంకటేశ్వర్లు ఎంఎల్ఏబి రామాంజనేయులు మాట్లాడుతూ కూటమి బలపరచిన ఆలపాటి రాజాని అత్యధిక మెజార్టీతో గెలిపించా లని కోరారు. నియోజక వర్గ ఇంచార్జి కొర్రపాటి నాగేశ్వరావు మాట్లాడుతూ ప్రతి ఓటరు దగ్గర కు వెళ్లి కూటమి అభ్యర్థికి ఓటు వేసేలా చూడాలని అన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు శివరం ప్రసాద్, వందన దేవి, రమణరెడ్డి, బాగ్యరావు, శ్రీనివాస రావు, అయినాంపూడి నాగేశ్వరావు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విలీన గ్రామాల్లో మౌలిక సౌకర్యాలు కల్పించాలి : కమిషనర్

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగర పరిధిలోని విలీన గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఇంజినీరింగ్ అధికారులకు తెలిపారు. మంగళవారం కమిషనర్ బుడంపాడు, బొంతపాడు లోని పలు ప్రాంతాలలో పర్యటించి పారిశుధ్యం, అభివద్ధి పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ విలీన గ్రామాల్లో రోడ్లు, తాగునీటి వసతి, మెరుగైన పారిశుధ్య పనులు చేపట్టడానికి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.ప్రజారోగ్య కార్మికుల రేషనలైజేషన్ పూర్తి అవుతున్నందున పారిశుధ్య పనుల్లో భాగంగా ఇంటింటి చెత్త సేకరణ నూరు శాతం జరిగేలా పర్యవేక్షణ చేయాలని శానిటరీ ఇన్‌స్పెక్టర్లకు తెలిపారు. పర్యటనలో ఎఈలు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

అంగన్వాడీలకు జ్ఞానజ్యోతి శిక్షణ

ప్రజాశక్తి - పెదనందిపాడు:అంగన్వాడీ టీచర్లకు ఆరు రోజుల జ్ఞాన జ్యోతి శిక్షణ కార్యక్రమం మంగళవారం పెదనందిపాడు జడ్పీ పాఠశాలలో ఎంఈఓ 1. ముద్దన శ్రీనివాసరావు అన్నపర్రు జడ్పీ పాఠశాలలో ఎంఈఓ 2. పోపూరి జాకబ్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూర్వ ప్రాథమిక విద్యను బలోపేతం చేయటం కోసం అంగన్వాడి టీచర్లకు వత్తి నైపుణ్యాలను పెంపొందించేందుకు ఆరు రోజులు ఏడు రకాల విభాగాలలో శిక్షణను ఇప్పించడం జరుగుతుందన్నారు. రిసోర్స్ పర్సన్‌గా డి శ్రీలక్ష్మి, ఐసిడిఎస్ సూపర్వైజర్ వై.రాజ్య లక్ష్మి, ఎం.సీతారావమ్మ అరుణ, సునీత వ్యవహరిస్తా రన్నారు. కార్యక్రమాల్లో ఆయా పాఠశాల ప్రధానోపాధ్యా యులు ఎన్ లక్ష్మీ దుర్గ, అజరయ్య, అంగన్వాడీ టీచర్స్, ఎంఈఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

తుళ్లూరు: ఫిరంగిపురం ప్రాజెక్ట్, మందడం సెక్టార్ అంగన్వాడీలకు ఆరు రోజుల శిక్షణా తరగతులు మందడం జెడ్పి హైస్కూల్‌లో మంగళవారం పాఠశాల ఉపాధ్యాయులు సత్యనారాయణ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. పిల్లల్లో నైపుణ్యాభివృద్ధి, సృజనాత్మకతకు దోహదపడే అంశాలు,ఐసిడిఎస్,పిల్లలు ఏఏ అంశాలపై ఆసక్తి కనబరుస్తారో వారి యాటిట్యూడ్, నాలెడ్జ్‌పై మొదటిరోజు శిక్షణా తరగతులు నిర్వహించారు.

రైతులతో కెఎల్‌యు వ్యవసాయ కళాశాల విద్యార్థుల మాటామంతి

ప్రజాశక్తి తాడేపల్లి రూరల్

గ్రామీణ ప్రాంతాలలో రైతులు వేస్తున్న పంటలపై, వారు తీసుకునే జాగ్రత్తలపై మంగళవారం ఎంటిఎంసి పరిధిలోని ఇప్పటం గ్రామంలో కెఎల్‌యు వ్యవసాయ కళాశాల విద్యార్థులు అవగాహన, టెక్నిక్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు వద్దకు వెళ్లి, రైతులు ఏ విధంగా సేద్యం చేస్తున్నారు? ఏమేమి పంటలు వేస్తున్నారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామానికి సంబంధించిన వ్యవసాయ భూమి, పంటలు, నీటి వసతి, గ్రామ స్వరూప చిత్రపటాన్ని, పలు వ్యవసాయ పంటల చిత్రపటాలను రంగులతో అందంగా తీర్చిదిద్దారు. ఇప్పటంలోని రామాలయం వద్ద వ్యవ సాయ కళాశాల విద్యార్థులు వేసిన వ్యవసాయ పంటల చిత్రాలు రైతులను బాగా ఆకర్షించి, ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కేఎల్ వ్యవసాయ కళాశాల డైరెక్టర్ డాక్టర్ రత్న ప్రసాద్, హెచ్‌ఓడి డాక్టర్ బాలకృష్ణ, డాక్టర్ రాజేశ్వర్, డాక్టర్ అవినాష్, డాక్టర్ ఉదయభాస్కర్, విద్యార్థులు ఖాజాబీ, విష్ణు ప్రియ, కావ్య,గ్రామ టీడీపి అధ్యక్షులు శంకరశెట్టి పిచ్చయ్య, రైతులు పాల్గొన్నారు.


ఆకట్టుకున్న వ్యవసాయ పంట చిత్రం

సిపిఎం నాయకులు పోతురాజు మృతి

ప్రజాశక్తి - దుగ్గిరాల



పోతురాజు (ఫైల్), నివాళి అర్పిస్తున్న నాయకులు

సిపిఎం సీనియర్ నాయకుడు చొక్కాకుల పోతురాజు (78) మంగళవారం ఉదయం మరణించారు. కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. విజయవాడలో చికిత్స పొందుతున్నారు. పంచాయతీరాజ్ కృష్ణా జిల్లాలో పని చేసి పదవీవిరమణ అనంతరం ఆయన స్వగ్రామం దుగ్గిరాల లో స్థిరపడ్డారు. ఉద్యోగ విధులు నిర్వహిస్తూ యూనియన్ చురుకుగా పని చేసేవారు పదవీ విరమణ అనంతరం పార్టీ కార్యకర్తగా చురుకుగా పాల్గొనేవారు. ఆయనకు భార్య ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. పెద్ద కుమారుడు చొక్కాకుల శ్రీనివాసరావు పార్టీ సభ్యుడు. పోతురాజు భౌతికకాయానికి బుధవారం దుగ్గిరాలలో అంతక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. జిల్లా నాయకులు వై.నేతాజీ ఈమని అప్పారావు ఎన్ భావనారాయణ మండల నాయకులు జెట్టి బాలరాజు ఎన్.యోగేశ్వరావు బి.అమ్మిరెడ్డి శ్రీనివాస రావు ఎం. నాగమల్లేశ్వరరావు ఎం.నరసింహారావు వై.స్టాలిన్, బ్రహ్మేశ్వరరావు ఆర్టిస్టు నూకరాజు ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.

విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకే రిఫ్లెక్షన్స్

ప్రజాశక్తి తెనాలి



పోస్ట్ ఆఫీస్ పనితీరును వివరిస్తున్న విద్యార్థులు

స్థానిక బోస్ రోడ్డులోని నెహ్రూ నికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో రిఫ్లెక్షన్స్ పేరిట ఏర్పాటుచేసిన అకడమిక్ ఎక్స్పో మంగళవారం ప్రారంభమైంది. పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ మురళి కాంత్ దాసరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గీతాకాంత్ పర్యవేక్షణలో ప్రారంభమైన కార్యక్రమంలో మూడవ తరగతి విద్యార్థులు వివిధ పాఠ్యాంశాలపై మాట్లాడారు. దేశభక్తిపై లఘునాటిక, పోస్ట్ ఆఫీస్ పనిచేసే విధానం, ఋతువులు, జాతీయ సమైక్యతను పెంచే మేరా భారత్ మహాన్ నృత్య రూపకం వంటి ప్రదర్శనలు చేశారు. ఈ సందర్భంగా మురళికాంత్ మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మకతను పెంపొందించేందుకు, ఇలాంటి కార్యక్రమాలు దోహదం చేస్తాయన్నారు. విద్యా వ్యవస్థలో పెరుగుతున్న పోటీతత్వానికి అనుగుణంగా రాణించే వీలుంటుందన్నారు. లీడ్ సంస్థ తరఫున అకడమిక్ అడ్వైజర్ బివి సుధాకర్ విద్యార్థులకు పలు సూచనలు చేశారు. వివిధ పోటీలలో ఉత్తమ ప్రదర్శన చేసిన విద్యార్థులకు జ్ఞాపికలు అందించి అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు పాల్గొన్నారు.


దీక్షల్లో కూర్చుని నిరసన తెలుపుతున్న కార్మికులు

77వ రోజుకు సిమెంట్ ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల దీక్షలు

ప్రజాశక్తి-తాడేపల్లి

తమకు న్యాయంగా రావాల్సిన బకాయిల కోసం ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న పోరాటాన్ని ప్రభుత్వం దష్టిలో ఉంచుకొని పరిష్కరించాలని యూనియన్ నాయకులు కూరపాటి స్టీవెన్, కే ఆదినారాయణ కోరారు. తమ బకాయిల కోసం కార్మికులు చేస్తున్న దీక్షలు మంగళవారం నాటికి 77వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలో వై రమాదేవి, ఎస్ కే ఇమాంబి, ఎం శివకుమారి, టీ దుర్గ భవాని, ఈ సారమ్మ కూర్చున్నారు, ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం ఇప్పటికైనా సానుకూలమైన ద్వారంతో పరిష్కారానికి ముందుకు రావాలని కోరారు. స్థానిక ఎమ్మెల్యే, ప్రస్తుత మంత్రి నారా లోకేష్ ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం మేరకు కార్మికుల సమస్యను పరిష్కరించాలని చెప్పారు. కార్యక్రమంలో ఎం.ఆశీర్వాదం, బి అంకయ్య, టీ నాగేశ్వరరావు, ఆర్ ఇస్రాయెల్, వై యహోషోవ, ఎస్ కే భాష, సిహెచ్ పున్నారావు, బి ఏసుబాబు, వి లక్ష్మి, డి రమణ, డి మల్లేశ్వరి, వి రమణ పాల్గొన్నారు.


ఆహ్వాన పత్రికను ఆవిష్కరిస్తున్న సంఘం నాయకులు

23న శ్రీశైల మల్లన్న తలపాగా గ్రామోత్సవం

ప్రజాశక్తి - మంగళగిరి

అమరావతి దేవాంగ సంక్షేమ సంఘం ఆధ్వర్యం లో ఈనెల 23వ తేదీన మంగళగిరిలో నిర్వహించనున్న శ్రీశైలం మల్లన్న తలపాగా గ్రామోత్సవానికి సంబంధిం చిన ఆహ్వాన పత్రికలను సంఘం ప్రతినిధులు మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంగళగిరి శివాలయం ఈవో జెవి నారాయణ, ఆలయ ప్రధాన అర్చకులు తెలి దేవరపల్లి మహేష్ కుమార్ శర్మ అమరావతి దేవాంగ సంక్షేమ సంఘం ప్రతినిధులతో కలిసి ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించి గ్రామో త్సవంలో పాల్గొనాలని యాత్రికులను కోరారు. కార్యక్రమంలో అమరావతి దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షులు బల్ల వెంకట రమణ, ప్రధాన కార్యదర్శి అల్లక తాతారావు, కోశాధికారి అల్లక నమశ్శివాయ, బొమ్మన శ్యాంకుమార్, కొండక వెంకటేశ్వరరావు, ముతిక వీర వెంకట సత్యనారాయణ, కొసనం కోట నాగ శ్యామల రావు, బొమ్మన రవికుమార్ పాల్గొన్నారు.

శరవేగంగా శివరాత్రి మహోత్సవాలకు ఏర్పాట్లు

ప్రజాశక్తి - పెదకాకాని

మండల కేంద్రమైన పెదకాకానిలోని మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం శివరాత్రి మహోత్సవాలను పురస్కరించు కొని శరవేగంగా ముస్తాబవుతోంది. మంగళవారం ఆలయ కార్యాలయంలో ఉప కమిషనర్ గోగినేని లీలా కుమార్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 23 నుంచి మార్చి ఒకటో తేదీ వరకు మహాశివరాత్రి కళ్యాణ బ్రహ్మోత్సవాలు నిర్వహించ నున్నట్లు తెలిపారు. భక్తులకు తాగునీరు, భోజనం, రవాణా, శాంతి భద్రతల దృష్ట్యా ఇప్పటికే పలుశాఖల అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించామన్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

దూరవిద్య ఎంఎ తెలుగు ఫలితాలు విడుదల

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని దూరవిద్య కేంద్రం అక్టోబర్, నవంబర్‌లో నిర్వహించిన ఎంఎ తెలుగు కోర్సు 1, 2 ,3 ,4 సెమిస్టర్ పరీక్షల రెగ్యులర్/సప్లమెంటరీ ఫలితాలను సోమవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా దూరవిద్య కేంద్రం అసిస్టెంట్ రిజిస్ట్రార్ డి.కోదండపాణి మాట్లాడుతూ రీవాల్యుయేషన్‌కు దరఖాస్తు చేసుకోవాలనుకునే ఈనెల 28వ తేదీలోగా ఒక్కో పేపర్‌కు రూ.960 చెల్లించి మార్చి 3వ తేదీలోగా పరీక్షల కో-ఆర్డినేటర్ కార్యాలయానికి దరఖాస్తు అందేలా పంపాలన్నారు. ఫలితాలను దూరవిద్య కేంద్రం వెబ్‌సైట్‌లో ఉంచినట్లు తెలిపారు. కార్యక్రమంలో డైరెక్టర్ ఆచార్య వి.వెంకటేశ్వర్లు, పరీక్షల కో-ఆర్డినేటర్ డి.రామచంద్రన్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ కృష్ణవేణి పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై మాట్లాడే నన్ను ఎన్నుకోండి..

వర్సిటీలో కెఎస్ లక్ష్మణరావు ప్రచారం



ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు మొదటి ప్రాధాన్యత ఓటేసి గెలిపించాలని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు కోరారు. ఈ మేరకు ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో ఆయన మంగళవారం ప్రచారం చేశారు. ఉద్యోగులను, అధ్యాపకులను, సిబ్బందిని కలిసి ఓట్లు అభ్యర్థించారు. పరీక్ష భవన్, గ్రంథాలయం దూరవిద్యా కేంద్రం, రవీంద్రనాథ్ ఠాగూర్ భవన్ తదితర కార్యాలయాల్లో ప్రచారం చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలపై నిరంతరం శాసనమండలి వేదికగా మాట్లాడేందుకు మరోసారి అవకాశం కల్పించాలన్నారు. గతంలో ఉద్యోగులు.. అధ్యాపకుల సమస్యలపై శాసన మండలిలో చర్చించిన విషయాలను గుర్తుచేసి మరోసారి ఈ అవకాశం కల్పించాలని కోరారు. వందలో ఒకరిగా ఉండే వారిని కాకుండా ప్రజా సమస్యలపై పోరాడేవారిని ఎన్నుకోవడం అవసరమని చెప్పారు.


హ్యాకథాన్‌లో విద్యార్థినులు రూపొందించిన ప్రాజెక్టులు పరిశీలిస్తున్న పెరుమాళ్ళు

మలినేనిలో ముగిసిన 36 గంటల హ్యాకథాన్

ప్రజాశక్తి-గుంటూరు

మలినేని లక్ష్మయ్య ఉమెన్స్ ఇంజినీరింగ్ కాలేజీలో ఈనెల రెండ్రోజులపాటు కృత్రిమ మేధస్సు, రోబోటిక్స్‌పై 36 గంటల హ్యాకథాన్ మంగళవారం ముగిసింది. హాక్ బోట్స్ కంపెనీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మిస్టర్ కెకె కంపెనీ సిఇఒ కారంపూడి కిరణ్‌కుమార్, మలినేని విద్యాసంస్థల అధినేత డాక్టర్.మలినేని పెరుమాళ్లు పాల్గొన్నారు. ఆవిష్కరణ రంగంలో నైపుణ్యం సాధించటానికి నూతన ఆవిష్కరణ చేయటానికి ఇలాంటి వేదికలు సహకరిస్తాయని పెరుమాళ్లు అన్నారు. ఇలాంటి నూతన ఆవిష్కరణలలో మలినేని అగ్రస్థానంలో నిలబెట్టాలని కిరణ్‌కుమార్ అన్నారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినులను గుర్తించి బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్.జె.అప్పారావు డైరెక్టర్.డి.శ్రీనివాస్‌కుమార్, ఐటి విభాగాధిపతి డాక్టర్ కె.సునీత పాల్గొన్నారు.

'టెన్'షన్‌కు గురికావొద్దు

- ఒత్తిడిని జయిస్తే ఉత్తమ ఫలితాలు
- పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు
- పది పరీక్షల నిర్వహణపై అధికారులతో సమీక్ష



ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

వచ్చే నెల 17 నుండి 31 వరకు జరగనున్న 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు పల్నాడు జిల్లాలో 463 పాఠశాలల నుండి 26497 మంది విద్యార్థులు (రెగ్యులర్, ప్రైవేటు) (బాలురు-13415, బాలికలు-13082) మంది హాజరు కానున్నారని, ఇందుకోసం 128 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు తెలిపారు. విద్యార్థులు ఆందోళన లేకుండా ప్రశాంతంగా పరీక్షలకు హాజరుకావాలని, మానసిక ఒత్తిడిని జయించాలని సూచించారు. పరీక్షల నిర్వహణపై చీఫ్ సూపరింటెండెంట్, డిపార్టుమెంటు అధికారులకు, పలు శాఖల అధికారులతో నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో మంగళవారం శిక్షణిచ్చారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12.45 గంటల వరకు పరీక్ష ఉంటుందని, విద్యార్థులు సకాలంలో హాజరవ్వాలని అన్నారు. చీఫ్ సూపరింటెండెంట్, డిపార్టుమెంటు ఆఫీసర్, అడిషనల్ డిపార్టుమెంటు ఆఫీసర్లకు వారి విధులును వివరించారు. ఉప విద్యాశాఖాధికారులు, మండల విద్యాశాఖాధికారులకు వారి పరిధిలోని పరీక్షా కేంద్రాల్లో అన్ని వసతులనూ పరిశీలించాలని ఆదేశించారు. రెవెన్యూ అధికారుల సహకారంతో పరీక్షలను సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలన్నారు. విధి నిర్వహణలో అలసత్వం వహించిన అధికారులపై యాక్ట్ నెం.25/1997 ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. ప్రాంతీయ సంయుక్త సంచాలకులు, పాఠశాల విద్య, గుంటూరు లింగేశ్వరరెడ్డి, పల్నాడు జిల్లా పరీక్షల పరిశీలకులుగా జాయింట్ డైరెక్టర్ ఎన్.గీతా నియమితులయ్యారు. శిక్షణలో డిఇఒ ఎల్. చంద్రకళ, అసిస్టెంట్ కమిషనర్ ఫర్ గవర్నమెంట్ ఎగ్జామ్స్ కెఎంఎ హుసేన్, డిసిబి సెక్రటరీ, డివైఇఒలు, నరసరావుపేట, సత్తెనపల్లి డివిజన్ల ఎంఇఒలు పాల్గొన్నారు.



పోలింగ్ కేంద్రాల్లో పరిశీలన

ప్రజాశక్తి - మాచర్ల, కారంపూడి

ఈ నెల 27వ తేదిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో పట్టణంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ అరుణ్‌బాబు మంగళవారం సాయంత్రం పరిశీలించారు. స్థానిక సెయింట్ ఆన్స్ బాలికల హైస్కూల్‌లో 5 పోలింగ్ కేంద్రాలను అధికారులతో కలిసి పరిశీలించారు. పోలింగ్ రోజున తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. వివాదాలకు అస్కారం లేకుండా ఎన్నికలు నిర్వహణకు సమాయత్తం అవుతున్నట్లు చెప్పారు. మండల కేంద్రమైన కారంపూడిలోని బ్రహ్మనాయుడు జెడ్‌పి పాఠశాలలో పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. విధుల్లో సిబ్బంది, అధికారుల అప్రమత్తంగా ఉండాలన్నారు. గురజాల ఆర్‌డిఒ మురళి, మాచర్ల తహశీల్దార్ కిరణ్‌కుమార్, కమిషనర్ వేణుబాబు, ఎంపిడిఒ పణికుమార్, కారంపూడి, దుర్గి తహశీల్దార్లు వేంకటేశ్వర్లు నాయక్, ఫణీంద్రకుమార్ పాల్గొన్నారు.

ఓటర్లకు ఆలస్య అవకాశం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ 27న ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు. పల్నాడు జిల్లాలోని అన్ని ప్రైవేట్ మేనేజ్‌మెంట్లు వ్యాపార/వాణిజ్య అధికారులు పని చేసే పారిశ్రామిక, ఇతర సంస్థల్లోని కార్మికులు పట్టభద్ర ఓటర్లుగా నమోదై ఉంటే వారు ఓటు హక్కును వినియోగించుకోవడానికి వీలుగా విధులకు ఆలస్యంగా హాజరవడానికి అనుమతులు సర్దుబాట్లు, సమయం కుదింపు తక్కువగా ఉండటం వంటి చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

గ్రీన్‌గ్రేస్ నిర్మాణం ఆపాలి : కమిషనర్

ప్రజాశక్తి-గుంటూరు

నగరంలోని గ్రీన్‌గ్రేస్ అపార్ట్మెంట్ నిర్మాణ పనుల నిలిపివేత ఉత్తర్వులు అమలులో ఉన్నందున తదుపరి ఏ విధమైన పనులూ జరగడానికి వీలులేదని, పర్యవేక్షణకు అదనపు కమిషనర్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన కమిటి ప్రాథమిక నివేదిక ఇచ్చిందని నగర కమిషనర్ పి.శ్రీనివాసులు తెలిపారు. కమిటిలోని అధికారులతో కలిసి స్థానిక పట్టాభిపురం మెయిన్ రోడ్‌లోని గ్రీన్‌గ్రేస్ అపార్ట్మెంట్ సెల్లార్లు, గృహ ప్రవేశం జరిగిన ఫ్లోర్, నిర్మాణ ప్రదేశాలు, పరిసరాలను కమిషనర్ మంగళవారం పరిశీఇంచారు. అపార్ట్మెంట్ నిర్వహకులు నిర్మాణ పనులు ఆపాలని స్టాప్ ఆర్డర్ ఇచ్చినా పనులు కొనసాగిస్తున్నారని పలు ఫిర్యాదులు అందుతున్నాయని, మెరుగైన పర్యవేక్షణ కోసం ఉన్నతాధికారులతో ప్రత్యేక పర్యవేక్షణ బృందాన్ని ఏర్పాటు చేశామని అన్నారు. కమిటీ పూర్తి స్థాయి నివేదిక మేరకు చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. పర్యటనలో కమిటి సభ్యులు అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటి కమిషనర్ సి.హెచ్ శ్రీనివాసరావు, సిటీ ప్లానర్ రాంబాబు, డిసిపి సూరజ్ కుమార్, ఈఈ కోటేశ్వరరావు, ఎస్ఎస్ సోమశేఖర్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు ఫేస్ వాష్ అండ్ గో

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా




ప్రధాన రహదారులపై ప్రమాదాల నివారణకు పల్నాడు జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావు ఆదేశాల మేరకు 'ఫేస్ వాష్ అండ్ గో' కార్యక్రమాన్ని పోలీసులు నిర్వహిస్తున్నారు. అర్ధరాత్రి దాటాక లారీలు, బస్సులు, వ్యాన్లు, కార్లు, తదితర వాహనాలను ఆపి డ్రైవర్లకు నీళ్లతో ముఖం కడిగించి పంపిస్తున్నారు. వాహనాలు నడిపే సమయంలో తమ కుటుంబ సభ్యుల గురించి ఆలోచించి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్త పడాలని సూచిస్తున్నారు. రాత్రివేళ జిల్లా వ్యాప్తంగా పోలీసులు గస్తీలు నిర్వహించి బస్టాండు, రైల్వే స్టేషన్లలో కొత్త వ్యక్తులపై ప్రత్యేక దృష్టి సారించి తనిఖీలు చేపట్టారు. ఎటిఎంలు, బ్యాంకుల వద్ద గస్తీలు నిర్వహించి జాగ్రత్తలు తీసుకుంటున్నారు. పట్టణ శివారు ప్రాంతాల్లో, గ్రామాల చివర ఉన్న కాలనీల్లో గస్తీ చేస్తున్నారు.

బాల్య వివాహాలపై చలమయ్య కాలేజీలో అవగాహన

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక సంగడిగుంటలోని గుంటూరు చలమయ్య కర్నూరపు వెంకటనారాయణ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో బాల్యవివాహాలపై అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ప్రిన్సిపల్ మహంకాళి శ్రీనివాసరావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ భారతదేశం ప్రపంచ దేశాలతో పోటీ పడుతూ అభివృద్ధి చెందుతున్నప్పటికీ స్త్రీల పట్ల వివక్ష, బాల్యవివాహాలు రూపుమాపటంలో మాత్రం వెనుకంజలో ఉందన్నారు. ముఖ్యంగా బాల్యవివాహాలు పేద, మధ్యతరగతి వర్గాల్లోనే జరుగుతున్నాయన్నారు. స్త్రీలకు భద్రత లేని కారణంగా, కుటుంబ వ్యవస్థపై పరిణతి లేని వయస్సులో వివాహాలు చేయటం వల్ల వారు అనారోగ్య సమస్యలతో సతమతం అవుతున్నారని చెప్పారు. బాల్యవివాహాలను రూపుమాపటానికి కఠినమైన ఆంక్షలను ప్రభుత్వాలు అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు ఎ.శ్రీధర్, వై.చంద్రశేఖర్ మాట్లాడారు. ఈ సందర్భంగా మేజర్ కాకుండా వివాహాలు చేసుకోబోమని విద్యార్థినులతో ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థినులకు పలు పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు రాజరాజేశ్వరి, ఇందిరా, మల్లేశ్వరి, భవానిదుర్గ పాల్గొన్నారు.



హ్యాండ్‌బాల్ విజేత తెనాలి ఎన్ఆర్‌కె కాలేజి

ప్రజాశక్తి - ఎఎన్‌యు



ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో జరుగుతున్న అంతర్ కళాశాలల పురుషుల హ్యాండ్ వాల్ పోటీల్లో విజేతగా తెనాలిలోని ఎన్ఆర్‌కె అండ్ కెఎస్ఆర్ గుప్తా కళాశాల విజేతగా నిలిచింది. రెండవ స్థానాన్ని వర్సిటీ వ్యాయామ విద్య కళాశాల దక్కించుకోవగా మూడవ స్థానంలో రేపల్లెలోని ఎబిఆర్ ప్రభుత్వ కళాశాల నిలిచింది. పోటీలు మంగళవారం ముగియగా ఈ సందర్భంగా నిర్వహించిన బహుమతి ప్రదానోత్సవానికి ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ జి..సింహాచలం హాజరై మాట్లాడారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పథకాలు సాధించి వర్సిటీ ప్రతిష్టను పెంచాలన్నారు. రానున్న రోజుల్లో అంతర్జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఆతిథ్యం ఇచ్చే యూనివర్సిటీగా ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం వ్యాయామ విద్య డైరెక్టర్ పిపిఎస్.పాల్‌కుమార్, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ఎ.ప్రమీలరాణి మాట్లాడారు. ఈ సందర్భంగా 16 మందితో కూడిన వర్సిటీ జట్టును సెలక్షన్ కమిటీ సభ్యులు డాక్టర్ ఎంబి.బుజ్జిబాబు, డాక్టర్ వేళంగినిరెడ్డి ప్రకటించారు. ఎంపికైన జట్టు ఈనెల 28వ తేదీ నుంచి మార్చి 4వ తేదీ వరకు పెరియార్ విశ్వవిద్యాలయంలో జరిగే సౌత్‌జోన్ విశ్వవిద్యాలయాల పురుషుల హ్యాండ్‌బాల్ పోటీలలో పాల్గొంటుందని పోటీల నిర్వాహక కార్యదర్శి బి.అప్పలరాజు తెలిపారు.